THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS

ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
శ్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింప బడుచున్నది

ఆంధ్రపత్రిక

Regd. No M 5745 సంపుటం 38 సంచిక 205 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. ఆదివారం 28-10-1951 వెల 1 అణా హాలీ 0-1-2

ప్రకటన

అమోనియం సల్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను అమ్ముటకు గుంటూరు, కృష్ణా కడప, కర్నూలు జిల్లాలకు మమ్ములను గవర్నమెంటువారు అప్రువ్ టెండరర్లు (Approved Tenderers) గా నియమించియున్నారని తెల్పనంతికించుచున్నాము రైతులు తమకు కావలసిన ఎరువులను పదిరుజిల్లాలలోని మా డిపోలలో తీసికొనగోరెదము

త్రిపురమల్లు శ్రీరాములు అండ్ కో, తెనాలి

చర్చిల్ ప్రధానమంత్రిగా బ్రిటన్‌కు కొత్త ప్రభుత్వం

సూడాన్ పై ఈజిప్టు యాజమాన్యాన్ని అంగీకరిస్తే సంప్రతింపులు

విదేశాంగ మంత్రి ఎల్‌దిన్ పాషా స్పష్టీకరణ

కైరో, అక్టోబరు 26: ఈజిప్టు సూడాన్‌ల అవిభాజ్య సంబంధాన్ని గుర్తించి, ఈ రెండు దేశాలనుండి బ్రిటన్ తన సైన్యాలను సాంతం ఉపసంహరించి వేస్తేనేతప్ప, పాశ్చాత్య దేశాల రక్షణ వ్యవస్థలో ఈజిప్టు పాల్గొనదనీ, విదేశాంగమంత్రి సాలే ఎల్‌దిన్ పాషా ఈ వేళ యిక్కడ స్పష్టంచేశాడు

సూయెజ్ కాల్వగుండా బ్రిటిషు యుద్ధనౌకలను వెళ్లనివ్వవద్దని కస్సు అధికారులకు ఈజిప్టు ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్లు ఆయన వెల్లడించాడు

పోతే వ్యాపారనౌకల విషయంలో ఇజ్రేలకు యుద్ధసామగ్రినో లేక వేరే అటువంటి నిషిద్ధ వస్తువులనో చేరవేస్తున్నప్పుడు తెల్పి, తదితర సందర్భాలలో ఎట్టి నిర్బంధాలు గానీ విధించబడవని ఆయన వివరించాడు

"మధ్యవర్తిత్వం అంటూ ఎవరైనా జరిగితే ఈజిప్టు సూడాన్‌ల నుండి బ్రిటిషు సైన్యాలను ఉపసంహరించటలు సైలోయను ఏకీకరించడం ఇవే ఆ మధ్యవర్తుల లక్ష్యాలు అయివుండాలి అల్లా వున్నప్పుడే ఆ మధ్యవర్తిత్వానికి మేము అంగీకరిస్తాము

ఈజిప్టు అనుసరిస్తున్న విధానంతో అరబ్ రాజ్యాలన్నీ ఏకీభవిస్తున్నాయి ఈ ఆంగ్లో ఈజిప్షన్ వివాదను ఐక్యరాజ్యసమితి ఎదుటకి తేవాలనే ఉద్దేశ్యం ప్రస్తుతం మాకులేదు కాని వ్యవహారిత్యా చూస్తే ఈ విషయం ఇప్పటికే భద్రతామండలి చర్చనీయాంశ ప్రణాళికలో చేరివున్నట్లుగానే పరిగణించాలి" అని ఆయన అన్నాడు

బ్రిటన్ వైఖరి అన్యాయమైనదిగా మీరు విమర్శిస్తున్నారు గదా మరి ఈ విషయంలో అమెరికా ఫ్రాన్సులు కూడా బ్రిటన్‌ను బలపరచడానికి కారణం ఏమిటని ప్రశ్నించగా, సాలే ఎల్‌దిన్‌పాషా ఇలా సమాధానం ఇచ్చాడు:- అమెరికా ఎంతసేపు ఆలోచించినా రక్షణపరంగానే ఆలోచిస్తున్నదిగాని ఇతర విషయాలు పట్టించుకోవటం లేదు ఇలాంటి పరిస్థితిలో పడి చివరికి ఏది ధర్మమో ఏది అధర్మమో కూడా గుర్తించలేని స్థితికి అమెరికా వచ్చింది ఇక ఫ్రాన్సు సంగతి అంటారా, సా మ్రాజ్య కాంక్ష బ్రిటన్‌కు ఎంతవుందో ఫ్రాన్సుకూ అంతేవుంది, ఈ రెండు దేశాల మనస్తత్వం పూర్తిగా ఒకటి 1904 వ సంవత్సరంనాటి ఆంగ్లో-ఫ్రెంచి ఒడంబడిక ఉత్తర ఆఫ్రికాకూ యూరప్‌కూ ముఖ్యప్రాచ్యానికీ కూడా వినాశకారి అయింది" రహస్యాలూ ఈజిప్టూ వున్న సంబంధాల గురించిన ప్రస్తావన తెచ్చి ఈ సంబంధాలు ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణమైనను హృద్భావ పూర్వకమైనవిగా వున్నాయని ఆయన అన్నాడు

అడ్మిరల్ సర్ జాన్ ఎడెల్‌స్టైన్

బ్రిటిష్ మధ్యధరాప్రాంత నౌకాదళ సేనాని అయిన అడ్మిరల్ సర్ జాన్ ఎడెల్‌స్టైన్ ఈ వేళ మాల్టా నుంచి ఫాయిద్‌కు బయలుదేరాడు సూయజ్ కాలవ ప్రాంతం ప్రశాంతంగానే వున్నదిగాని, అక్కడ బ్రిటిష్ అధికారులక్రింద పనిచేసే ఈజిప్షన్ కార్మికులు మాలీలు పనాయని రాకరణ చేసి ఇప్పటికే రోజూ వందలకొలదిగా ఇతరప్రాంతాలకు వలసవెళ్లిపోతూనే వున్నారు

ఈజిప్టులోని బ్రిటిష్ పౌరులకు నివాస అనుమతులు రద్దు

ఈజిప్టులో వుంటున్న బ్రిటిష్ పౌరులకు యికనుంచీ కొత్తనివాస అనుమతులే ఇవ్వబడ్డవని ఈజిప్టు స్వదేశాంగ మంత్రి ఉత్తర్వు చేసినట్లు తెలుస్తున్నది అవగా యిక్కడి బ్రిటిష్ వారందరూ తమతమ పాత అనుమతిపత్రాల కాలపరిమితి తీరిపోగానే ఈజిప్టును విడిచివెళ్ళిపోవలసివుంటుంది.

19 వ శతాబ్దారంభానికి నెలదిన బ్రిటిష్ సైనికులు ఈ వేళ ప్రొద్దువలిచూసు బయలుదేరినట్లు బ్రిటిష్ యుద్ధకార్యాలయం ప్రకటించింది

ఎన్నికల తర్వాత ఆంధ్రలో రాజేన్ బాబు పర్యటన?

న్యూఢిల్లీ అక్టోబరు 26 ఆంధ్రరాష్ట్రం విషయంలో ప్రభుత్వ వైఖరిమీద ప్రజలలో దానికి విరోధభావం హెచ్చుకాగల అవకాశాలు కన్పిస్తున్నవని కాబట్టి ఆంధ్రదేశానికి వచ్చి ప్రజలలో ప్రభుత్వంమీద ఆస్థాయత కల్గించుట అవసరమని తాము రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను అర్థించగా ఆందుకు వారు ఒప్పుకొని ఎన్నికల తర్వాత ఆంధ్రదేశ పర్యటానికి పూను కొంటానని యీరోగా ఆంధ్రరాష్ట్రం ఎడ భారత ప్రభుత్వ వైఖరిలో అనుకూలమైన మార్పు రాగలదని" చెప్పినట్లు వెన్నెలకంటి రామయ్యగారు తెలుపుతున్నారు

భారతీయ ఆదిమజాతి సేవా సంఘ కార్యదర్శులైన వెన్నెలకంటి రామయ్య దేశభక్త రంగయ్యగారలు విన్న సాయంత్రం రాష్ట్రపతి భవనంలో రాజేంద్రప్రసాద్‌గారిని కలుసుకొని 20 నిముషములపాటు ఆంధ్రరాష్ట్ర సమస్యను చర్చించారట

ఇతర పక్షాలన్నింటిపైనా కన్సర్వేటివ్‌లకు 18 మెజార్టీ

త్వరలోనే తిరిగి ఎన్నికలు జరగగలవని కార్మికపక్ష ప్రముఖులు సూచన

కమ్యూనిస్టు అభ్యర్థులెవ్వరికీ డిపాజిట్ కూడా దక్కలేదు

లండన్ అక్టోబరు 27 కన్సర్వేటివ్ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ ప్రధానమంత్రిగా బ్రిటన్‌కు కొత్తప్రభుత్వం ఏర్పడుతున్నది 25 న పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో కన్సర్వేటివ్ పక్షానికి మిగతా పార్టీలన్నింటిమీదా ఇప్పటికి 18 వోట్లు మెజారిటీ వుంది

క్రిందటి రాత్రి కార్మికపక్ష నాయకుడు, ఇంతవరకు ప్రధానమంత్రిగా ఉన్న క్లెమెంట్ అట్లీ జార్జిరాజుకు తన ప్రభుత్వ రాజీనామాను సమర్పించారు వెంటనే జార్జిరాజు కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్‌ను ఆహ్వానించి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా కోరారు విన్‌స్టన్ చర్చిల్ రాజుగారి ఆహ్వానాన్ని అంగీకరించారు త్వరలోనే వీరు తనమంత్రివర్గాన్ని ప్రకటిస్తారు

కన్సర్వేటివులు	318
కార్మికపక్షం	293
లిబరల్సు	5
ఇతరులు	3

బ్రిటిష్‌పార్లమెంటుకు జరిగినఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీకి విజయం లభించింది

625 స్థానాల్లో 7 స్థానాలఫలితాలు ఇంకా ప్రకటితంకాలేదు. తిక్కివ స్థానాల్లో 318 కన్సర్వేటివ్ పార్టీకి, 293 స్థానాలు కార్మికపక్షానికీ, 5 స్థానాలు లిబరల్ పార్టీకి చేకూరినవి ఇదివరకటికంటె కన్సర్వేటివ్ పార్టీకి 23 స్థానాలు ఎక్కువవచ్చాయి కార్మిక పక్షానికి 20 స్థానాలు, లిబరల్ పార్టీకి 3 స్థానాలుతగ్గాయి తిక్కివ స్థానాల్లో 4 స్థానాలఫలితాలు సోమవారంవరకు తెలియవు ఒక అభ్యర్థి మరణించడంవల్ల 5 స్థానానికి తిరిగి పోటీజరగాల్సివుంది

ఈ పార్లమెంటులో చర్చిలుకు మెజారిటీ 17 మాత్రమే కనుక ఆతని ప్రభుత్వము సుస్థిరమైనదికాదు

రాజుగారు ఆరవజార్జీ విన్‌స్టన్ చర్చిలును బకింగ్‌హాం భవనమునకు పిలిపించి ప్రధానిపదవిని స్వీకరించివ్యవహారం జరపవలసిందని కోరారు

కన్సర్వేటివ్ పార్టీకి విజయంకలిగే సూచనలు కనిపిస్తూవుండగా క్లెమెంట్ అట్లీ రాజభవనానికివల్లి తన మంత్రివర్గ రాజీనామాను సమర్పించారు కన్సర్వేటివ్ పార్టీ ప్రధాన కార్యస్థానం ముందు వేలాదిప్రజలు ఆనందంతో చర్చిలును అభినందించారు

"యావద్భారతప్రజల బ్రిటిష్ ప్రజలకు మేము సేవచేస్తాము కష్టకాలం ముందున్నది ఇంతకంటె కష్టకాలాన్ని నేను చూచాను ఇంతకంటె కష్టకాలాన్ని నేను ఎదుర్కొన్నాను ప్రస్తుత కష్టాలనుగూడ జయప్రదంగా ఎదుర్కోగలనని ఆశిస్తున్నాను" అని చర్చిలు చెప్పారు

విశ్వాసప్రకటనకై త్వరలోనే

(2-వ పేజీ చూడుడు)

"చతురతతో వ్యవహరిస్తే రాష్ట్రం శీఘ్రంగా వస్తుంది"

పచ్చయప్ప కళాశాల ఆంధ్రసాహిత్య సమితి ఉత్సవసభలో కళా వెంకట్రావుగారి ఉద్ఘాటన

మద్రాసు, అక్టోబరు 28 "ప్రస్తుమి నీకారాం ఉపవాసంవల్ల ఆంధ్రుల అందరి దృష్టి ఆంధ్రరాష్ట్రంపై మళ్లీ లగ్నమైంది ఆంధ్రోద్యమం ఆందోళన ఘట్టంనుంచి రాష్ట్ర నిర్మాణ ఘట్టానికి వచ్చింది అన్ని రాజకీయ పక్షాలవారూ సత్వరాంధ్ర రాష్ట్ర నిర్మాణంకోసం కృషి చేస్తున్నారు మనం కొంచెం చతురతతో భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తే అచిరకాలంలోనే ఆంధ్రరాష్ట్రం రాగలదు" అని మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి కళా వెంకట్రావుగారు నిన్న సాయంత్రం పచ్చయప్ప కళాశాల ఆంధ్రసాహిత్య సమితి సంస్కృతి సప్తాహాన్ని ప్రారంభిస్తూ చెప్పారు కళాశాల ప్రిన్సిపాల్ స్వాగతమిస్తూ తమ కళాశాలలో భాషా వ్యత్యాసం లేదనీ, ఆంధ్ర తమిళ భాషలు సమంగా వృద్ధికి కస్సున్నవనీ అన్నారు ఎస్ వి భుజంగరాయి శర్మగారు విద్యార్థి సంఘంవారు సంస్కృతి సప్తాహాన్ని ఏర్పరచడంలో గల పదార్థాలను వివరించారు

కళా వెంకట్రావుగారు తొలుత తెనుగుభాష మాధుర్యాన్ని తెలుగు జాతి మహోదాత్త చరిత్రను, తెనుగు రాజుల అపార శౌర్య ధైర్యాలను, తెనుగుశిల్పులు గడించిన గత ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, తెనుగువారు ముందుకు రావాలంటే తెనుగుల భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంగీతం, రాజకీయాలు బాగుపడి సర్వులో ముఖాభ్యుదయాన్ని పొందాలన్నారు

"మనం ఇంత మహోదాత్త చరిత్ర ఉన్నా ప్రస్తుతం ఈ స్థితిలో ఉండటానికి గల కారణాలను తరచిచూచి ఆత్మావలోకన చేసుకోవాలి మనది పశ్చాత్తిల పాశాలతలకట్టులజాతి, ఉన్నతమైన ఆశయాలు ఉన్నా కొంచెం తలబిరుసుతనం ఉంది తిలవంచి అవతలకుపోయే జాతిగాదు అందువల్ల కొంత లాభం ఉంది కొంత నష్టం ఉంది త్యాగం చెయ్యవలసిన సమయం వస్తే ప్రప్రథమంగా రంగంలోకి దూపతాము తృతీకాలంలో మళ్లీ ఆ ఉత్సాహం బల్లారిపోతుంది ఇంతశక్తిసంపదలు, ఉత్సాహోద్వేగాలు, కార్యదక్షత ఉండికూడా ఆంధ్రదేశం ఈవాడీ స్థితిలో ఉండటానికి కారణం ఏమిటికి శక్తిలోపమా? అదృష్టం లేకపోవడమా? దీనికి మూడు కారణాలు ఉన్నాయి తెగించి ఎక్కడికి బడితే అక్కడకు దూసుకుపోయే అలవాటు మనకు పోయింది ఇప్పుడు మనవాళ్లు ముగ్గురు ఐ సి ఎస్ లు అరేడుగురు కలెక్టర్లు ఉన్నారు మాకు ఆంధ్రరాష్ట్రం వస్తే వలసైన మంత్రులైనా ఈ స్థాయివారు కావాలి ఐ ఎ ఎస్ కు ఈనాడు 150 మంది పడితే 60-70 మంది పరీక్షకు కూర్చుంటే 52 వ ర్యాంకులో ఒక్కడు దక్షిణాది తెనుగువాడు వచ్చాడు

'ఇక ప్రతివాడు డిప్టీ పంచాయితీ ఆఫీసరు ఉద్యోగమో చిల్లరమల్లర ఉద్యోగమో కావాలంటాడు పోటీలో గెలచి పెద్దఉద్యోగం సంపాదించాలనే కాంక్ష కనిపించదు' ఆంధ్రరాష్ట్రం వస్తే ఉద్యోగావకాశం హెచ్చుతుందన్న మాట వాస్తవమే అందరు కలెక్టర్లు కాలేరుగదా మొత్తంమీద మనవాళ్లు ఈ ఉద్యోగాలమీద వ్యామోహాన్ని తగ్గించుకొని దేశసౌభాగ్యకారణమైన శాస్త్రనిజ్ఞాన పరిశోధనపైకి దృష్టి మళ్లించాలి పరిశోధనా రంగంలో భారతదేశ మంతటిలో గూడా ఆంధ్ర విశ్వకళా పరిషత్తువలె పాశ్చాత్యులకు గట్టిదీటు వుత్సాహం కలిగేటట్టు మనం చూడాలి మనం కొంచెం చతురతతో వ్యవహరిస్తే ఆందోళనఘట్టం నుంచి, నిర్మాణ ఘట్టంలోకి వచ్చిన ఆంధ్రరాష్ట్రం అచిరకాలంలోనే మనకు ప్రాప్తించగలదు' కళాశాలను గూర్చి మాట్లాడుతూ తెనుగు ఆనర్సుకోర్సుకు పూర్వ స్థానాన్ని ఇవ్వాలన్నారు

శ్రీమతి లంకపూరి సూర్యకుమారి కుమారి కోధన పాటలుపాడిన తర్వాత సభముగిసింది

విశాఖ రేవులో వెంటనే డ్రైడాక్ నిర్మించాలి

"కాకినాడ మొదలగు చిన్న రేవులను మరమ్మతు చేయాలి" నంజుండయ్య నివేదిక సూచనలు

విశాఖపట్టణం, అక్టోబరు 27 కోటియాలు ఖర్చుపెట్టి వెంటనే విశాఖపట్టణంరేవులో ఒక డ్రైడాక్ (ఓడల మరమ్మతుకుగాను ప్రత్యేకంగా చేసే ఏర్పాటు) ను నిర్మించాలని మద్రాసు రాష్ట్రంలో చిన్న రేవులైన కాకినాడ కడలూరు, వాగపట్నం, కాలికట్, మంగళూరు మొదలగు రేవుల మరమ్మతుకు తక్షణంపూనుకోవాలని మేజర్ ఎస్ నంజుండయ్యతెనని వేదికలో సూచించినట్లు మా విశాఖపట్టణం విలేఖరి తెలుపుతున్నారు

నంజుండయ్య విశాఖరేవు పరిపాలనోద్యోగి చిన్న సముద్రరేవుల అభివృద్ధివిషయమై పరిశీలించి తగుసూచనలు చేయుటకుగాను షేవనల్ హార్బర్ బోర్డువారు నీరినివియుమించారు

ప్రస్తుతం బొంబాయిలో 8, కలకత్తాలో 8 డ్రైడాక్‌లు ఉన్నవి యుద్ధవ్యూహాల ప్రాధాన్యంబట్టిచూచినా, వాణిజ్యనౌకల అభివృద్ధిపరచవలసిన అవసరంబట్టి చూచినా విశాఖపట్టణంలో డ్రైడాక్ నిర్మాణం అవసరమని, అదిగాక విశాఖనౌకా నిర్మాణ పరిశ్రమ జయప్రదమవడం కూడా దీనిపైనే ఆధారపడి ఉన్నదని మొదట్లో పెట్టే పెట్టుబడిమీద వెంటనే ప్రతిఫలం కన్పించకపోయినా క్రమేణీ లాభం కన్పించి, యుద్ధ జాతీయమైన సొత్తు కాగలదని నంజుండయ్య తమ నివేదికలో సూచించారు

నవంబరు 8 వ తేదీన కొంబాయిలో సమావేశం కాబోతున్న షేవనల్ హార్బర్ బోర్డు, విశాఖలో డ్రైడాక్ నిర్మాణం విషయమై ఆమోదింపగలదని తెలుస్తున్నది

మొత్తం 56 చిన్న రేవులలో 25 పనికిరాకుండా ఉన్నవని మద్రాసు రాష్ట్రంలో చిన్న రేవులైన కడలూరు, వాగపట్నం కాకినాడ, ట్యూటికోరన్, కాలికట్, మంగళూరు మొదలగువాటిని తక్షణం మరమ్మతుచేయాలి, వీటి మరమ్మతులకు పెట్టిన డబ్బుపై ప్రతిఫలం తప్పకుండా లభించగలదని నివేదికలో తెలియజేశారు

"నర్సాపురం మచిలీపట్నం, కళింగపట్నం మొదలగు రేవులు పనికిమాలినవైనవని వీటి విషయం ప్రస్తుతం ఆలోచనలోకి తీసుకోవలసిన అవసరం లేకపోయినా, వీటి అభివృద్ధికి ఎంత అవకాశమున్నదీ దర్యాప్తు చేయవచ్చును మద్రాసు ప్రభుత్వం వద్దఉన్న చిన్న రేవుల కాలూకు 8 లక్షరూపాల నిధిని కేంద్ర ప్రభుత్వం

(2 వ పేజీ చూడుడు)

కాశ్మీర్ పట్ల పాకిస్థాన్ 'పిడికిలి' పోటు విధానం

తీవ్రమవుతుందని నజీముద్దీన్ ప్రసంగం సూచిస్తున్నది

శ్రీనగర్, అక్టోబర్ 27 లియాకత్ అలీఖాన్ సూచించిన 'పిడికిలి పోటు విధానాన్నే ఇంకా తీవ్రంగా పాకిస్థాన్ ప్రభుత్వం కాశ్మీరుపట్ల అమలుజరుపుతుందన్న అభిప్రాయాన్ని నూతన ప్రధాని నజీముద్దీన్ ప్రధమోపన్యాసంలోనూచించినట్లు ఇక్కడి రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నారు ఇండియా, పాకిస్థాన్‌ల సంబంధాలు బాగుపడగలవని పండితజవహర్లాల్, రాజేన్‌బాబులు వెల్లడించిన ఆశలను భగ్నంచేయటానికి మొట్టమొదటి అవకాశాన్నే పాక్ ప్రధాని వినియోగించుకున్నట్లు వారు భావిస్తున్నారని యూ పి ఐ విలేఖరి తెలియజేస్తున్నాడు

ప్రధాని పదవిలో ప్రవేశించిన తరవాతి ప్రభుత్వ విధానాన్ని ప్రకటిస్తూ తాను చేసిన మొదటి ప్రసంగంలోనే నజీముద్దీన్ కాశ్మీర్ సమస్యకు ప్రథమ స్థానం ఇవ్వటంవల్ల, ఇండియా-పాకిస్థాన్‌ల సంబంధాలు బాగుపడాలంటే ముందు కాశ్మీర్ సమస్య పరిష్కారం అయితీరవలసిందేనని ఉద్ఘాటించారు అయితే ఇది ఇతర దేశాలలో ప్రచారోద్దేశ్యంతోనే ప్రధానంగా చేయబడినట్లు భావించబడుతున్నది తన వైఖరిని స్పష్టపరచటానికి పాక్ ప్రధానికి ఇంతకన్నా మంచి తీరను దొరకదనీ, గ్రామం నివేదకమీద 29 తేదీన భద్రతామండలి చర్చ జరపబోతుండటం నవంబర్ 1 వ తేదీన కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్ సమావేశం కాబోవటం అనే అంశాలను పట్టి దీనికి విశేషప్రాధాన్యత ఉన్నదనీ శ్రీనగర్ రాజకీయవర్గాలు భావిస్తున్నాయి

ఓర్పుకు ఎంతో ఆవేదన ఉంటుందని భద్రతామండలికీ నజీముద్దీన్ చేసిన హెచ్చరికా, కాశ్మీర్ ప్రజలను 40 లక్షల ప్రచ్ఛన్నజ్వాలలు అని చేసిన వర్ణనామాస్త్ర కాశ్మీర్ విషయంలో ఇండియాను చికాకు పెట్టటమన్న పద్ధతిని పాకిస్థాన్ ఎంతమాత్రమూ విరమించదని స్పష్టపరుస్తున్నవి

త్వరలోనే గొప్ప మార్పు?

డిసెంబర్ నెలాఖరులో పుగా కాశ్మీర్ సమస్య పూర్తిగా మారిపోగలదని ఇక్కడి అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి రాజ్యాంగ పరిషత్తును రద్దుచేస్తామని పాకిస్థాన్ చేస్తున్న హెచ్చరికల దృష్ట్యా, తక్షణ పరిష్కారం జరగాలని నజీముద్దీన్ చేస్తున్న హెచ్చరికమట్టి, కాశ్మీర్‌లో జనమికోలాహలం సమీపిస్తున్నట్లు కనిపిస్తున్నది

రోజు 1 కి ఒకేఒక ఔన్సు బియ్యం

హైదరాబాదు రేషన్ తగ్గింపు

హైదరాబాదు, అక్టోబరు 28 హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో నేటినుంచి బియ్యం రేషనును వారానికి మనిషికి 14 ఔన్సులనుంచి 8 ఔన్సులకు తగ్గించడమయింది ఈ నగరాల్లో బియ్యం నిలవలు చాలా తగిపోయాయనీ, ఒరిస్సా ప్రాంతంనుంచి రావలసిన దిగుమతులు ఇంకా కొన్నాళ్లకుగాని రావనీ ఇప్పుడు తగ్గించిన బియ్యానికి భర్తీగా 6 ఔన్సుల గోధుమ లిస్తారనీ, పాస్యమైనంత త్వరలోనే మళ్లీ పనుకటి రేండవున్నల రేషను ఇవ్వడమవుతుందనీ ప్రభుత్వంవారు ఒక ప్రకటన చేశారు

సూయజ్‌వద్ద నౌకలను అడ్డగిస్తే బ్రిటన్ తక్షణంచర్యతీసుకుంటుంది

ఈజిపు నిర్బంధాలపట్ల తీవ్ర అధిక్షేపణ

ఇస్మాలియా, అక్టోబరు 27 ఈజిప్టు అధికారులు సూయెజ్ కాలవ దగ్గర నౌకలను అటకాయించి పట్టాయితే బ్రిటిష్ సైన్యాలు తక్షణమే జోక్యం కల్పించుకోగలవని నిన్న ఇక్కడ తెలియ వచ్చింది బ్రిటిష్ సైన్యాలకు సప్లయిలను అందజేసే నౌకలకు పైలట్ సర్వీసును నిరాకరించవలసిందని సూయెజ్ కాలవ కంపెనీకి ఈజిప్టు అధికారులు ఉత్తర్వుచేయగా బ్రిటిష్ నౌకలు పట్టబడితే బ్రిటిష్ తక్షణ మా పడంకంపెనీని బంధకులకు విరుద్ధంఅనీ అయినా, బ్రిటిష్ నౌకలకు అవసరం అలాంటి అవసరం లేనేలేదనీ, కంపెనీ అధికారులు జవాబిచ్చినట్లు తెలుస్తున్నది

బ్రిటిష్ సైన్యాలకు సప్లయిలను అందజేసే నౌకలనూ, రాయల్ నౌకాదళం తాలూకు నూనెరవాణా నౌకలనూ పోర్టుసైడ్ విడిచి వెళ్లనివ్వవద్దని, ఈజిప్టు అధికారులు ఉత్తర్వుచేశారు కాలవ ఎగువకు పోవడానికిగాని వెనక్కు తిరిగి పోవడానికిగాని ఈ నౌకలకు అనుమతి ఇవ్వకూడదనీ, ఆఖరికి వీటికి బొగ్గుగూడా సప్లయి చెయ్యకూడదనీ, కష్టమ్సుశాఖ ఆదేశించినట్లు ఈజిపు స్వదేశాంగమంత్రి గత రాత్రి వెల్లడించాడు ఈజిప్టులో వుంటున్న బ్రిటిష్ పౌరులకు మళ్లీ కొత్తగా నివాస పరిమితులు ఇవ్వకూడదని ప్రభుత్వం నిశ్చయించిందనే వార్త నిజంకాదని ఆయన అన్నాడు

సబ్ జెయిలు, అసిస్టెంటుకలెక్టర్ బంగళాలమీద తుపాకి కాల్పులు

హైదరాబాదు, అక్టోబరు 27: మొన్న 25-వ తేదీ రాత్రి నల్గొండ జిల్లా హుజూరు నగరులోనిసబ్ జెయిలు మీదా తహసీల్దారు, అసిస్టెంటు కలెక్టరు ఇండ్లమీదా ఒక్కపారిగా కమ్యూనిస్టులు తుపాకులు పేల్చారు తిక్కిలితంగా వలుగురు పోలీసులకు గాయాలు తగిలాయి అందులోనూ ఒకడు బలమైనగాయాలపాలు సురిఅయినాడు కావలిభటులు బదులు కాల్పులు కాల్చారు ఇంతలో సబ్ ఇన్‌స్పెక్టరూ, కానిస్టేబిలూ అక్కడికి చేరుకొన్నారు గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి చేర్చారు తళాగాండుండగులు ఎలాగో తప్పించుకు పారిపోయారు

కమ్యూనిస్టు పార్టీవారు తెలంగాణా పోరాటాన్ని విరమించినట్లు ప్రకటించినతర్వాత ఇది మొట్టమొదటి సంఘటన

హైద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

బి వి కేస్కార్ పాటిల్‌గార్ల అధ్యక్షం

సికిందరాబాదు, అక్టోబర్ 26 రానున్న జనరల్ ఎన్నికలకు హైదరాబాదు అభ్యర్థులను నిర్ణయించేపని కాంగ్రెసు అధ్యక్షులు నెహ్రూ గారు కేంద్ర డెప్యూటీ మంత్రి డా॥ బి వి కేస్కారుగారిపైనా బొంబాయి మేయరు యస్ కె పాటిల్ గారిపైనా పెట్టినట్లు ఇవాళ ఇక్కడ తెలిసింది

మొట్టమొదట నిజలింగప్పగారు కేస్కారుగారికి ఒక విజ్ఞప్తిని అందజేస్తారు అటు పిమ్మట కేస్కారుగారు పాటిల్ గారి సాయంతో వచ్చిన అన్ని అర్జీలనూ, అభిప్రాయాలు పరిశీలించి తమ సిఫారసులను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతారు

మద్రాసు, అక్టోబరు 25 దీపావళి పండుగకు గాను తంతితపాలా శాఖకు అక్టోబరు 30 వ తేదీనాడు సెలవు ఇవ్వబడుతుంది



ఇప్పటికే మార్కెటులో ప్రవేశించిన "స్టేయర్" ట్రాక్టరు తిరువాత తిరుగా తమ "స్టేయర్" క్రూడ్ ఆయిల్ ఇంజనును మీకు పరిచయం చేస్తున్నాము

- సి గిలీ సిలిండరు
- వాల్వు స్ట్రోకులు
- బలమైన దిటువైన ఇంజను 1058 ఆర్ 1111 పౌనులు తూనికకలది.
- 800/850 ఆర్ పి యం తో 6/7 హార్సు 850/1060 ఆర్ పి యం తో 7/9 హార్సు వరకు హెచ్చుమ.

"స్టేయర్" ట్రాక్టర్ ఇంజనుల విడిభాగములు ఈ "స్టేయర్" ఇంజనుకుకూడా ఉపయోగించుము

అవి మా వద్ద సిద్ధముగా మన్నవి

మా మూలధ్రువ్రాశం — మా ఇంజనులకు ట్రాక్టర్లకు సేల్సు తర్వాత 12 నెలలవరకు ఉచిత సర్వీసు గ్యారంటీ యివ్వగలము

గంటల పంచాంగం

ఖర సం॥ ఆశ్వయుజ బ॥ త్రయోదశి 1951 సం॥ అక్టోబరు 28 ఆదివారం బ॥ త్రయోదశి రా 10-48 ఉ॥ వ 9 40 సూర్యోదయం సా 5 57 అ 7 32కు

బ॥ చతుర్దశి అక్టోబరు 29 సోమవారం పా॥ చతుర్దశి రా 9 21కు వ 9-21 సూర్యోదయం సా 5-1 అ 6-33 కు

ఆంధ్రపత్రిక

ఒక లేయని యొకరించిన మనిషి ముత్రియును కన మనుంబాని కగు ఆ కొరంతకు మనిపేయుటకై బలాయనము కరపుదర్శకపటము కెంపే (మహాశాసనము)

ఖర సం॥ ఆశ్వయుజ బ॥ త్రయోదశి ఆదివారం

అట్లీ నిష్క్రమణ చర్చిల్ పునః ప్రవేశం

ఇప్పటికి దాదాపు అరు వం వత్సరాలనుంచీ బ్రిటన్‌లో పరిపాలన చేస్తున్న కార్మికపక్షం ఎన్నికలలో ఓడిపోయింది. చర్చిల్ అధ్వర్యాన పోటీచేసిన కాన్సర్వేటివుపక్షానికి సంఖ్యాబలం చేకూరింది. ఎన్నికల ఫలితం తెలిసీ తెలియగానే ప్రధాని పదవికి అట్లీ రాజీనామా ఇవ్వడం, మా త్రిమంత్రివర్గాన్ని నిర్మించవలసిందని విన్‌స్టన్ చర్చిల్‌ను జార్జి రాజు ఆహ్వానించడం కూడా పూర్తి అయింది.

ఇరవై నెలలక్రితం జరిగిన బ్రిటిష్ ఎన్నికలలో తమకు తగినంత మెజార్టీ లేక నిత్యపరిపాలన నిర్వహణ దుర్ఘటమైన కారణం చేతనే సుస్థిరప్రభుత్వ స్థాపనకు వీలుగా కొత్త ఎన్నికలు జరపడం అవసరమని కార్మికప్రధాని అట్లీ నిర్ణయించారు. అప్పటి ఎన్నికలలో మొత్తం 625 స్థానాలలోనూ కార్మికపక్షానికి 315 స్థానాలు, కాన్సర్వేటివులకు 299 స్థానాలు, లిబరల్స్‌కు, ఐరిష్ జాతీయవాదులకు కలసి 11 స్థానాలు లభ్యమైనవి. రెండు ప్రధానపక్షాలమధ్యా మొదటవున్న 16 స్థానాల వ్యత్యాసం కూడా క్రమంగా ఆరుకు తగ్గిపోయి పరిపాలనా నిర్వహణకు అనుదినం ప్రబల అంతరాయం ఏర్పడ సాగింది. మొన్న జరిగిన కొత్త ఎన్నికలలో, ఇంకా ఐదు స్థానాల ఫలితాలు తేలవలసి వున్నప్పటికీ, కార్మికపక్షానికి 293 కాన్సర్వేటివులకు 318, లిబరల్స్‌కు ఇతరులకు కలసి 8 స్థానాలు చేకూరినవి. రెండు ప్రధాన పక్షాల మధ్యా ఇప్పటివరకూ వ్యత్యాసం 25 స్థానాలేనన్నమాట. లిబరల్స్‌కు వచ్చిన ఐదు స్థానాలనూ చేర్చుకున్నా, వీరికి మెజార్టీ 30 స్థానాలకు మించి వుండదు. ఈ పరిస్థితులలో నిన్న మొన్నటి వరకూ ప్రధాని అట్లీ ఏ అవాంతరాలను, ప్రాతికూల్యాన్ని ఎదుర్కోవలసి వచ్చిందో, అట్టి అవాంతరాలనే టోరీ ప్రధాని చర్చిల్ కూడా ఇకమీద ఎదుర్కొనక తప్పదు.

ఉభయులలో ఎవరు గెల్చినప్పటికీ, అతి స్వల్ప సంఖ్యాబలంతోనే వ్యవహరించవలసి వుంటుందన్నది మొదటినుంచీ అనుకుంటున్న విషయమే కాబట్టి బ్రిటిష్ ఎన్నికల ఫలితం ఎవరినీ ఏమంత ఆశ్చర్య పరచవలసిన పని లేదు.

అయినప్పటికీ నేటి సాంఘిక సంఘర్షణలో కన్సర్వేటివులు గెలవటం అతివాద వాదానికి ప్రజాస్వామ్యం ప్రబలిందేమో నని అనుకోవలసి వస్తున్నది. పోటీ చేసిన పదిమంది కమ్యూనిస్టు అభ్యర్థులు తమ డిపాజిట్లను సైతం కోల్పోయి నారంటే కమ్యూనిజం పట్ల బ్రిటిషుప్రజలు ఎంతటి ప్రతికూలభావంతో వున్నదీ స్పష్టపడుతుంది.

"బ్రిటనులో ఏర్పడే కొత్త టోరీ ప్రభుత్వం తిరిగి ప్రజల వోట్లకై అనివార్యంగా అర్థించవలసి వస్తుంది. ఇందుకు ఎంతో వ్యవధిపట్టదు. అప్పుడైనా బలాబలాలు తేలక మానవు," అని కార్మికపక్ష కార్యదర్శి మార్గన్ ఫిలిప్స్ ప్రకటిస్తున్నాడంటే కామన్సుసభలో కార్మికి పక్షం కాన్సర్వేటివు ప్రభుత్వాన్ని పటుతరంగా ప్రతిఘటించడానికి సంకల్పించిందన్నమాట. ఆ పరిస్థితులలో కొత్త ఎన్నికలు అచిరకాలంలోనే అనివార్యం కావచ్చు. లేదా లోగడ అట్లీ ప్రభుత్వం ప్రత్యేక శాసనంద్వారా రద్దుచేసిన 12 యూనివర్శిటి నియోజకవర్గ స్థానాలను మరొక శాసనం ద్వారా పునరుద్ధరించి చర్చిల్ తనపార్టీని బలపరుచుకోడానికి ప్రయత్నించవచ్చు. అప్పుడు కార్మికపక్ష ప్రతిఘటన సంకల్పం ఎంతవరకు సఫలీకృతమవుతుందో చెప్పలేము.

ఏది ఏమైనప్పటికీ, బ్రిటిషు ప్రజలు తిరిగి టోరీ ప్రభుత్వానికి ప్రాణప్రతిష్ఠ చేయడం ద్వారా అభ్యుదయ విధానాల ఆచరణకు అంతరాయాన్ని కలిగించుకున్నారు.

అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ, గత ఆరు సంవత్సరాలలో బ్రిటిషు కార్మిక ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ రంగాలలో గర్వించదగిన విజయాలను సాధించగలిగింది. భారతదేశానికి, బర్మాకు, సింహళానికి, ప్రపంచ సంగ్రామం సమాప్తంకాగానే, స్వాతంత్ర్య ప్రదానం చేసి కార్మిక పక్షం తన పాత వాగ్దానాలను నెరవేర్చింది. దూరప్రాచ్యంలో ఏ కారణాల చేత నైనప్పటికీ ఒకమహా సామ్రాజ్యాన్ని బుద్ధిపూర్వకంగా వదులుకొని ప్రబుద్ధ ఆసియా ప్రజలజాతీయ ఆశయాలను సఫలంచేసి అట్లీ ప్రభుత్వం ప్రపంచ ప్రశంసలను పొందగలిగింది. అట్లీ ప్రభుత్వం సాధించిన ఈ విజయం భవిష్యత్ చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖితమై తీరుతుంది.

ఇంతేకాక, ద్వితీయ ప్రపంచ సంగ్రామఫలితంగా విచ్ఛిన్నమైన జాతీయ ఆర్థిక వ్యవస్థను తిరిగి యథాస్థితికి తేవడంలోనూ, వివిధ సాంఘికాభ్యుదయ కార్యకలాపాలలోనూ కూడా అట్లీ ప్రభుత్వం ప్రశంసార్హమైన కృషిచేస్తూ వచ్చింది.

అనేక అంతర్జాతీయ సమస్యలు అపరిష్కృతంగా వున్న ఈ సమయంలో బ్రిటనులో ఏర్పడిన రాజకీయ పరిణామం ఎంతటి విపరీతపరిస్థితులకైనా దారితీయవచ్చు.

మలయాలో సాగుతున్న అశాంతిని, మధ్యప్రాచ్యంలోని పర్షియా, ఈజిప్టులలో విజృంభిస్తున్న జాతీయ శక్తులను ఎదుర్కోవడంలో బ్రిటిషు టోరీప్రభుత్వం అట్లీ ప్రభుత్వం కంటే తీవ్రతరమైన విధానాలను అవలంబించవచ్చు. తృతీయ ప్రపంచసంగ్రామ నివారణే తన తుది ఆశయమని చెబుతున్న బ్రిటిషుప్రధాని చర్చిల్ ఆ ఆశయ సాఫల్యానికి అనుగుణమైన విధానాలను ఎంతవరకు అనుసరిస్తాడో కాలమే నిర్ణయిస్తుంది.

మౌంట్‌బాటన్ దౌత్యం (33) — అలెన్ కాంబెల్ జాన్సన్

మతకల్లోలాన్ని గురించి నెహ్రూ లియాఖత్ అలీఖాన్‌ల భావాలు

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 19 సెప్టెంబరు, 1947, శుక్రవారం:

భారత ప్రభుత్వం అతిథిగా లియాఖత్ ఇప్పుడు ఇక్కడే వున్నాడు. ప్రభుత్వం తాలూకు అతిథులు, కొప్పవారు ఎవరువచ్చినా, వారు గవర్నర్ జనరల్ ఇంట్లోనే బస చేయాలన్న కొత్తసంప్రదాయం ఒకటి ఏర్పాటుచేసారు. ఈ యేర్పాటును పురస్కరించుకొని లియాఖతాలీఖాన్ ఇప్పుడు ప్రభుత్వ భవనంలో గవర్నర్ జనరల్‌తో నే బసచేస్తున్నాడు.

మధ్యాహ్నం నేను శ్రీ బి ఎన్ శర్మ, శ్రీ ఉన్నిసాయర్ కలిసి కల్నల్ మలిక్‌ను కలుసుకుని తూర్పు పశ్చిమ పంజాబుల మధ్య తిరిగిన వార్తా సౌకర్యాలు ఏర్పాటు కావలసిన విధానాలను గూర్చి మాట్లాడాం. రాత్రి తన బసలో లియాఖతాలీఖాన్ విదేశవిలేఖరులతో గోష్ఠి జరుపబోతున్నట్లు ఈ సందర్భంలో ఈయన గారి ఆత్మీయులు మరెవ్వరుగాని మౌంట్‌బాటన్ పాపాన పోలేదు. రాత్రి భోజనాలు అవ్వ అయినాక ఒక ఇరవై డ్రింకులు తన గదికి పంపవలసిందని మాత్రం లియాఖతాలీ మౌంట్‌బాటన్‌తని అర్థించాడు. ఇది ఆమెకు ఆశ్చర్యాన్ని కలిగించింది. తర్వాత నేను కనపడగా ఈ సంగతేమిటో చూడు నీకేమన్నా తెలుసా అని ప్రశ్నించింది. నాకేమీ తెలియదనాలేనురి అందువల్ల దేనినీ అనదన్నాను. ఇంతలో బి ఎన్ శర్మనన్న పోనుమీద పిలిచాడు. ఇక అంతా తెలిసిపోయింది. లియాఖత్ యీ రాత్రి విదేశపత్రికా ప్రతినిధులతో గోష్ఠిజరుపుతున్నాడు. శర్మకు ఇదికొంత ఆందోళన కలించింది. ఆ సంగతియేమిటో కొంచెం చూచి విషయాలు పేకరించ వలసిందని నన్ను కోరాడు.

అంతా భోజనాలకు సిద్ధమౌతున్నారు. నెహ్రూగూడా ఇవ్వాళ ఇక్కడ భోజనం చేస్తున్నాడు. లియాఖత్‌కు ఎట్లాగూ ఇక్కడే భోజనమూయె అంతా సిద్ధంగా ఉండటం చూచి, నేను యీ కబురును నెమ్మదిగా జారవిడిచాను. లియాఖతాలీఖాన్ ఏమో ఇప్పుడు గవర్నమెంటు భవనంలో విదేశ పత్రికావిలేఖరులతో గోష్ఠిజరపడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాడట. ఇది శర్మకుఆందోళన కలిగిస్తున్నది. భారతపత్రికా విలేఖరులను పిలవకుండా ఒక్క విదేశపత్రికా విలేఖరులను మాత్రమే పిలిచి మాట్లాడ్డం, అందులో ఆ మాట్లాడ్డం ఎక్కడయ్యా అంటే గవర్నమెంటు భవనంలో! యిదే జరిగితే, ఇంకేముంది గవర్నమెంటు భవనం పాకిస్తాన్ ప్రచారానికి కేంద్రం అయిపోతున్నదని భారతీయ పత్రికా విలేఖరులు భావించినా భావించవచ్చునని శర్మ భయపడుతున్నాడు అన్నాడు. అయితే ఇప్పుడు తా చివరికుణంలో భారతవిలేఖరులకు కబురు పంపడం అన్నదిగూడా కష్టమేనని, మరి ఈ విదేశ విలేఖరులతో ఈయన గోష్ఠిని ఇయటకు పొక్కకుండా చూద్దామా అది అంతకంటే అసాధ్యమని శర్మ అన్నాడు. ఈ విధంగా పరిస్థితిఅంతా కొంచెం కంగారవుతున్నది. ఇది నిజంగా జరిగితే అపార్థాలు పుటుకు వస్తాయి. అందువల్ల ఎన్నివిధాల చూచినా, లియాఖతాలీ ఈ గోష్ఠిని రద్దుచేయడం కన్నా వేరే మార్గం కన్పించటంలేదు అని నూచించాను. రద్దుచేయడం ఎట్లా అంటారా, లియాఖత్‌కు పని తొందరగావుంది అందువల్ల ఇది రద్దయింది అని చెప్పవచ్చు.

నేను అన్న ఈ మాటలు విని నెహ్రూ మౌంట్‌బాటెన్ ప్రక్కగదిలోకి వెళ్లారు. మౌంట్‌బాటెన్ మనస్సు ఎప్పుడు బడిపిల్లవాడి మనస్సులాగా పనిచేస్తూ వుంటుంది. ఈ సందర్భంలో గూడా అట్లాగే పనిచేసింది. ఇదుగో నెహ్రూగారు! నేను తక్కిన వ్యవహారం అంతా చూచుకుంటాను. మీరు గూడా ఈ గోష్ఠిలో పాల్గొనండి. మీరు పాల్గొంటానంటే, దీనికి నేను అభ్యంతర పరిస్తాను. మనం ఇక్కడ మాట్లాడిన సంగతులు బయట పిట్టకుగూడా తెలియనీయబడ్డ పని!" అన్నారు. భారతదేశం విదేశ పత్రికలకు కూడా కబురుపంపి పిలిపించేందుకు ఏర్పాట్లు జరుగుతాయి. ఈ గోష్ఠి అరగంట ఆలస్యంగా మొదలు పెడదాం అనిగూడా చెప్పారు. నిరంతరత పరిరక్షణకు అవిచేత వ్యగ్రమైపుండే నెహ్రూ సుముఖంలో ఒక మందహాస రేఖ తొంగిచూచింది. ఆయన పరిస్థితి నన్నట్లు తల పంకించాడు. మౌంట్‌బాటన్ ఈ ఎత్తులోవున్న అందం అంతా ఆయన్ను బాగా ఆకర్షించింది. దాన్ని కాదనేందుకు వీలు లేని విధంగా అదివుంది. ఆ తర్వాత భోజనాలు జరుగుతున్నప్పుడు లియాఖతాలీఖాన్‌గూడా ఇది అట్లాగే అనిపించింది.

ఈ గోష్ఠి ప్రహ్మాండంగావుంది. అప్పుడు జరిగిన సంభాషణలను కొగిలించి మీకు ఎక్కించే వీలు లేదు గాని ఇందువల్ల విదేశపత్రికలు అందరికీ అన్ని అనుమానాలు తీరాయి. ఈ రెండు అధినేతలాలలో ఏదోడుకైనా శాంతిని పాడిచేయకున్న పట్టవున్నదా అన్న అనుమానాలను వీరు పెంచుకు కూర్చున్నారు. నిజానికి అట్టి శాంతికాముకత్వం వారికి ఎప్పటికాని కన్పించలేదు. ఇప్పుడు ఈ గోష్ఠి నెహ్రూ, లియాఖత్ మనిషిన్న అనంతరం వారిలో ఒక కొత్తఆశ, ఒక కొత్త విశ్వాసం తలుకొత్తాయి.

పత్రికా విలేఖరుల నెహ్రూ-లియాకత్‌తో సమిష్టిగోష్ఠి

ఇక ఈ సమిష్టి గోష్ఠిని మౌంట్‌బాటెన్ నుంచి కథనంలాగా ప్రారంభించారు. ఇప్పుడు ఈఇద్దరు ప్రధానుల తమమధ్య ఎంతో అంగీకారం కూడుపడి వున్నదని గనుక, సమిష్టిగా మీతో గోష్ఠి జరపాలని కుంటున్నారు అంటే ఇందులో ఏఒక్క అధినేతకూగాని తన కోపమైనవ్యవహారాపేక్షతో ఇంకో అధినేతకు సహాయం చేస్తాందని అర్థం కాదు. వారికి వున్న కష్టాలు వారికి వీరికి వున్న కష్టాలు వీరికి వున్నాయి. పైగా ఈ రెండు అధినేతలూ కలిసి తీర్చుకోవలసిన కష్టాలు మరి కొన్ని వున్నాయి. ఈ మరికొన్ని కష్టాలను తీర్చుకొనుటకుఈఇద్దరుప్రధానులుకలిసి పనిచేయాలి. లేకపోతే రెండు అధినేతలూ అరాచకం పాలైపోతాయి. అట్లా జరిగితే కాలా దురార్థం జరిగిపోతుంది అంటూ మౌంట్‌బాటెన్ గోష్ఠిని ఉపక్రమించారు.

అసలు ఈ కష్టాలన్నింటికీ మూలమైన కారణం ఆర్థికమైనదేనని నెహ్రూ తన గోష్ఠిలో ప్రసంగించారు. కొన్ని చోటలుగా అచ్చటా, ఇచ్చటా ప్రకర్షిల్లుతున్న మార్పులను గూర్చి మీకు నేను చెప్పవలసింది ఆట్టేలేదు. అయినా ఈ అన్ని సమస్యల్లోకీ ముఖ్యమైంది ఆర్థిక సమస్య. ఈసమస్య తేలితే తక్కినవన్నీ ఇట్టే తేలిపోతాయి. ఆ తక్కినవాటి సంగతి అట్లావుంచినా, ఈ ఆర్థిక సమస్య మాత్రం పరిష్కరించకపోతే లాభంలేదు. దాన్ని మనమన్నా పరిష్కరించాలి, లేదా అదే మనల్ని పరిష్కరించివేస్తుంది అని నెహ్రూ తన భావాన్ని వివరించారు. అప్పుడు యుద్ధాన్ని గూర్చి వ మాటలు తేగ వినిపిస్తున్నాయి. వాటిని నెహ్రూ ఖండించారు. ఈయుద్ధాన్ని గూర్చిన ప్రలాపాలు విశ్వంఖలాలయి నవి అసంబద్ధములైనవి అని అన్నారు. యుద్ధం అంటూ వస్తే, మరో తీరం అంతా ఇట్లా అగమారిపోయి వుండవలసిందేనని హెచ్చరించారు.

లియాఖత్ గూడా అదనుకు తగి పట్టే మెలిగాడు. యుద్ధాన్ని గూర్చి మాట్లాడటం అసంగతమైనదనీ, అసంబద్ధమైనదనీ ఆయన అంగీకరించాడు. యుద్ధమేవస్తే, ఇండియా వుండదు పాకిస్తాను వుండదు; పరిణామం తా తరాలు రెండు దేశాలమధ్య యుద్ధం, మరో ప్రపంచ యుద్ధానికి దారితీయ మాత్రం ప్రోదిచేస్తుంది. ఎవ్వరూగాని అట్లా జరగాలని భావించరు. అన్ని దేశాలు శాంతితో బ్రతకాలి. ముఖ్యంగా ఇండియా అట్లా బ్రతికితేనే పాకిస్తాన్ ఆసియా ఇంతకీ మేము ఒకఖండంగా వున్న భూభాగంలో రెండు భాగాలలో వాళ్ళం అటి సందర్భంలో ఇండియామీద యుద్ధం అంటూ ఆలోచన ఎట్లా కలుగుతుంది. కలలో గూడా అట్లా అనుకోం అంటూ లియాఖత్ గొంతెత్తి నిల్చుకున్నాడు.

బాల్ ట్రంబుల్, న్యూయార్కు టైమ్సు విలేఖరి, నెహ్రూను ఒక ప్రశ్న వేసారు. ప్రస్తుతం ప్రజల మనస్సులు ఆవేశించినట్లు వున్నాయి. మన స్వాంతంత్ర్యమైన మనస్సును ఎట్లా పరిష్కరించాలను కుంటున్నారు అనిఅడిగారు. ప్రజలలో భయోత్పాతం ఎక్కువగా వుంది. దాన్ని ముందు పారద్రోలాలి అని నెహ్రూ సమాధానం ఇచ్చారు. ఈ భయం వున్నదే అది మనుష్యులను బీదగుండె పగిలేటట్లు చేస్తుందని అన్నారు. దాన్ని జయించగలిగితే తక్కినవన్నింటిని జయించినట్లే. ఆ తర్వాత పని అంతా మామూలుగా పాగిపోతుందని నెహ్రూ వివరించారు. అయితే మీ ప్రభుత్వం మీరు అనుసరించదలచుకొన్న విధానాలు అమలు జరుపుతున్నదా? అట్లా అమలు జరిపేటట్లు చూడగల అగుపులో మీ ప్రభుత్వం వుందా? బ్రిటిష్ ప్రభుత్వం మీకుతోడు నీడగా వుంటున్నదా? అదిగాగల ప్రశ్నలు ఆ తర్వాత వచ్చాయి. ప్రస్తుతం ఇండో-పాకిస్తాన్ సంబంధాలను గురించి ఏర్పడివున్న పరిస్థితిని గూర్చి ఒక ప్రభుత్వం చేస్తున్న కృషి మరో ప్రభుత్వం మనస్సుకు పట్టేటట్లుగా వున్నదా? ఆ కృషి మీ ఇద్దరు మనస్సులకు తట్టున్నదా? అన్న ప్రశ్నగూడా వచ్చింది.

మతకల్లోలం—దాని అర్థం

నెహ్రూ ఈ ప్రశ్నలకు ఇచ్చిన సమాధానం ఒక చిన్న ఉపన్యాసం మాదిరిగా వుంది. దాన్ని వింటుంటే బాగు అండర్ ఆర్థిక విద్యాపీఠంలో ఉపన్యాసాలు తలపుకు వచ్చాయి. ఇండియాలో ఏఒక్క విషయాన్ని గూర్చి బాగు తృప్తిఅంటూ లేదు. ఇప్పుడే గానికాదు. ఈ మధ్య ఏర్పాలులో ఏదీ గూడా సంతృప్తికరంగా జరిగినట్లు బాగు అన్పించ లేదు. అయితే వున్న పరిస్థితి అదికాబట్టి, దానితో ఎట్లా పేగాలో అట్లాగే పేగవలసి వుంది. ఇందులో కొంత మనస్తత్వాన్ని బట్టి పోవాలి. మరి కొంత బలం ఉపయోగించాలి. నేను పోలిస్తున్న దృష్టిగలవాణ్ణి గాబట్టి ఆ దృష్టితో దీనివంతా పరిశీలిస్తే ఏమి కన్పిస్తున్నదయ్యా అంటే, మధ్య తిరగతులవారిలో క్రింది తిరగతులకు చెందినవారిని కెప్పదగినవారిలో కొంచెం పందలసంకలింది. మీకు జ్ఞాపకం వుందో లేదో జర్మనీలో హిట్లరు అధికారంలోకి రావడానికి అవ్వట యీ తిరగతుల ప్రజలే చాలావరకు కారణమైనారు. సంఘం ఈ విధంగా దోలాయమానితం అయినప్పుడు కొన్ని విచిత్రమైన ప్రకృతులు రంగంలో అవతరిస్తాయి. ఇవి ఒకోక్కప్పుడు పాపిష్టిదృష్టి కలవిగాని, లేక ఫాసిస్టుతత్వం అంటే అవి కలిసివిగా, అయి వుంటాయి. ఈ శక్తులు వున్న పరిస్థితిని తమకు అనకూలంగా దిద్దుకోవాలని ప్రయత్నించడంగూడా వుంటుంది. ఇప్పుడు దేశంలో ఏర్పడి వున్న పరిస్థితిలో మతం పేరున కొంతిగా వున్నమాట నిజమే అయినా అది ఇప్పుడు మత ఘర్షణలకు దూరమై బందిపోటుకు అభిముఖమైపోతున్నది. నిక్కచ్చి నిక్కచ్చిలను దొంగుతున్నారు హిందువులు సిఖ్‌లు ఆస్థులను దొంగిలిస్తున్నారు ముస్లింలు ముస్లింల దుకాణాలను బ్రతకనివ్వడంలేదు. ఇట్లా జరగడం మంచిదనికాదు. నేను చెప్పేది ఒక విధంగా పరిస్థితులు ఎట్లా జారుపడింది అనేది అన్నింటివల్ల తెలుస్తున్నది. ఇప్పుడు ఈ రకం ధోరణిని బలం ఉపయోగించి అరికట్టవచ్చు; బ్రతికూలి, జాతులి, ఇది మంచిదూరం కాదని వచ్చు చెప్పేందుకు ప్రయత్నించవచ్చు. ఇప్పుడిక అట్లా చేయడానికి వీలులేకపోతే కన్పిస్తున్నాయి అట్లాగే చెయ్యాలి.

లియాఖత్ నెహ్రూ ఈ వ్యాఖ్యానాన్ని అంగీకరించారు. అయితే ఒక విలేఖరి వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆయన ఇంతో రెండు ముక్కలు చెప్పారు. ఆ ప్రశ్న లీగ్ నేతలకు సంబంధించింది. వారు బూడిదరంగు చొక్కాలు ధరిస్తారు గాబట్టి వారికి బ్రౌన్ షర్టులని పేరు వచ్చింది. ప్రస్తుతం వీరి ఆట అడిందిగానూ, పాడింది పాడిందిగానూ వుంటున్నది. ఈ స్థితి రూపరదానికి ఏమి చేయాలి? ఏమిచేస్తున్నారో అని ఆ విలేఖరి ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు లియాఖత్ ఇచ్చిన ప్రత్యుత్తరం ఇది. ముస్లింలీగులో వ్యవహారం అంతా యువజనం మీదుగానే జరిగిపోతున్నది అంటే నేను అంగీకరించను. అదికాక మేము లీగులో క్రమశిక్షణ గూర్చి తగు చర్యలు తీసుకుంటున్నాం. దీన్ని గమనించండి. ఇది చాలా ముఖ్యమైన విషయం.

ఆ తర్వాత విదేశ పెట్టుబడుల పాంతిక సహాయం మొదలైన వాటిని గూర్చి ప్రశ్నలు వచ్చాయి. నెహ్రూ విదేశ పెట్టుబడిని హర్షిస్తామన్నారు. పాంతికసహాయాన్ని హర్షాతిరేకంతో గ్రహిస్తామన్నారు. అయితే వీటిపేరు మీదుగా ఆ విదేశాలవారు తమ ప్రాబల్యం గూడా ఇందులో కొంత నిల్చి చాలని చూస్తే మాత్రం సహించేది లేదన్నారు లియాఖత్. ఈ ప్రశ్నకు నెహ్రూ సమాధానం ఇది: "మేము అంతే."

సభను వదిలి వెడుతున్న ప్రతివాడికీ ఈప్రశ్నలు వర్తమాన ప్రవర్తమాన సర్వవిధ మార్పిన్యాయ్ వృత్తికి అతీతులైనట్లు, నిర్వికారులమైన దృష్టిని అవలంబించి వున్నట్లు యుక్తమర్యాదమైన మతివైభవాన్ని పొందివున్నట్లు అనిపించింది. నిజం చెప్పాలంటే ఈ ఇద్దరూ గూడా మర్యాదస్థులు. తీవ్రవాదులు కానివారు. పాశ్చాత్యభావ ప్రపంచాన్ని గట్టిగా చూచి గొన్నవారు. మతిపిచ్చిఅంటే తక్కిన తెలివిగల వారు ఎక్కువగా గిట్టని వారు.

పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థులు

రాష్ట్రఎన్నికల నిపార్సుపై మార్పు

మద్రాసు అక్టోబరు 27: ఢిల్లీలో కాంగ్రెసు కేంద్రఎన్నికల సంఘం వారు రాష్ట్రకాంగ్రెసు యెన్నికల సంఘానికి పార్లమెంటు సభ్యులైన శ్రీ గాలీజీ గారిని సంబంధించి నియోజకవర్గానికి, కడపపార్లమెంటు స్థానానికి పి బసిరెడ్డిగారిని నియమించాలని అభిప్రాయ పడినారని ఆ ప్రకారం రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల నిపార్సులు మార్పుగలదని తెలుస్తోంది.

విశాఖరేవులో నూనె నిల్వచేసే స్కీము

కేంద్ర ప్రభుత్వంచే మంజూరు

విశాఖపట్టణం అక్టోబరు 27: విశాఖపట్టణం రేవు ప్రాంతంలో, నూనె నిల్వచేసే గిడ్డంగులు మొదలైనవి నిర్మించేందుకు తలపెట్టబడిన స్కీమును కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది. ఈ స్కీమును అమలు పరచడానికి 20 లక్షల రూ వ్యయమౌతుంది. స్వదేశీ వారు కానివారు పాశ్చాత్యభావ ప్రపంచాన్ని గట్టిగా చూచి గొన్నవారు మతిపిచ్చిఅంటే తక్కిన తెలివిగల వారు ఎక్కువగా గిట్టని వారు.

రాజాజీ ప్రతిభ

ప్రధానమంత్రి ప్రశంస

ఢిల్లీ, అక్టోబరు 26: భారత ప్రభుత్వం హోంశాఖా మంత్రి పదవినుండి విరమించుకున్న సి రాజగోపాలాచారి గారికి టెలిగ్రాంలు పంపుచు వారిని పన్నానించుటకై ఢిల్లీ పౌరులు సేడోక సభ చేసిరి. ఈ సభలో ప్రసంగించిన వారిలో ముఖ్యుడు ప్రధాని పండిత నెహ్రూగారు. రాజగోపాలాచారి గారి సుగుణగణములను ప్రశంసిస్తూ నెహ్రూగారు యిలా అన్నారు.

రాజగోపాలాచారి గారికి కల పరిపాలనాసామర్థ్యమే కాకుండ భవిష్యత్తులో ఆయన పదవిలో వారిమంచినలహాల వల్ల పొందదగిన ప్రయోజనమును నేను పొందియున్నాను. ఢిల్లీ పౌరులకైనా ప్రధాన మంత్రికైనా రాజ ఆయన ఢిల్లీ నుంచి వెళ్లిపోవడం ఎంత మాత్రమూ యిష్టంలేదు. కాని వారు ఢిల్లీ పౌరులైన తోరుకున్నారు. ప్రస్తుతి సందర్భ పరిస్థితిలో వారి కోరికను త్రోసి వేయుటకు వీలు లేకుండా ఉంది. ఆయన హోం మంత్రి పదవి నుండి విరమించి పోవుచున్నారుగాని, ఆయన రాజకీయ వ్యవహార పత్రిగా విరమించుటలేదు. ఆ సమర్థత అభ్యాగతి ఆయన వదలి పోవుటకు వీలు లేదని వ్యవహారాభ్యాతిలు చేసిన ఉద్యోగ పదవినిబట్టి ఉండవు అని ఆయా కాల పరిస్థితులను బట్టి ఏర్పడతాయి స్థిరమైన అభిప్రాయము చిత్తవృత్తులు లేకుండంటి మన దేశంలో ముఖ్యంగా అటువంటి పదవి వహించేవారి భాగ్యతలు ఎక్కువగా ఉంటాయి.

మనదేశం బలిష్ఠంగా నే ఉంది. కాని దేశంలోని రాజకీయ పరిస్థితి స్థిమితంలేకుండా ఉంది. గత రెండు సంవత్సరాలనుంచి ప్రజలలో కొంత చికాకు ప్రవేశించింది. అందుమూలంగానే యీ ఆస్తిమితం ఏర్పడింది. ఇటువంటి సమయాలలో అనుభవ పరిపక్వముండిన వ్యవహారపత్రిల పలహా సహాయ సంపద మనకు అవసరము. ఇటువంటి కాలపరిస్థితులు ఏర్పడినప్పుడు రాజాజీయొక్క పలహా సహాయములను పొంది ఆయన పదవిపక్షాలాభములను పొందవలెను. అయితేనేమి మనకు అటువంటి సహాయము అవసరమైనప్పుడెల్ల అభిమతం ఉండగలదు.

రాజగోపాలాచారిగారు తమ పదవిని త్యజించినప్పుడు సుశ్యామప్రశ్నమునకు సమాధానమిస్తూ యిలా అన్నారు.

ఢిల్లీవాసులు నాయెడల చూపించిన అభిమానాదరణలకు నేను కృతజ్ఞుడను. నేను గవర్నరు జనరలుగా పనిచేసిన కాలంలో గాని, హోంశాఖా మంత్రిగా పనిచేసిన కాలమందుగాని ఢిల్లీ పౌరులకు చేయగల్గిన మేలు విశేషించి ఏమీ నన్ను లేదు. ఢిల్లీనగరం అనేక రాజకీయ ఉద్యమాలకు ప్రభుత్వ పీఠంగా వెలసింది. అటువంటి ఢిల్లీనగర వాసులు రాజకీయాల పంతితివారని చెప్పదగి యున్నారు. మన దేశానికి పైతిక బలమంటే చాలావుంది. కాని మనది చాలాలోపభరితం. ప్రపంచమంతా మనవైపు చూచు విధిని అత్యంతచేయడానికి కారణం మన పైతిక ప్రభావమే గాని మన సైన్యాలబలంచూచి కాదు. మనలను గౌరవించడంలేదు. కనుక, ఏ వ్యక్తిఅయినా పరిశీలించి యీ దేశంలో ఒక తిప్పవనిచేస్తే భారతదేశ ప్రతిష్ఠను కొంతి హరించ చేస్తున్నాడని అర్థము. ఇతర దేశాలు ఆ శేర ఘనకార్యాలు సాధిస్తున్నాయి. కానిమన దేశంలో మనము సాధించవలసిన ఘనకార్యం ఒక్కటేమిగిలి వున్నది. మనము ఆ సేకపులాలకు, ఆ శేర జాతులకు చెందినవారమైనప్పటికీ, మన మందరము పోదరులవలె కలిసి ఉండగలము అనే విషయమును లోకానికి ఋజువు చేయాలి.

ఆంధ్రవిశ్వ విద్యాలయ 'లా' పరీక్షా ఫలితాలు

వాల్తేరు అక్టోబరు 25: ఈ సెప్టెంబర్‌లో జరిగిన ఆంధ్రవిశ్వ విద్యాలయ 'లా' పరీక్షలలో యీ దిగువ పేర్కొన్న వారు ఉత్తీర్ణులైనారు.

పార్టు I: 8 మాత్రమే.

పార్టు II: 4 5 7

'లా' మొదటి పరీక్ష

మొదటి తరగతి: ఎవరూ ఉత్తీర్ణులు కారేదు

రెండవ తరగతి: 10 18 26 27 28

మూడవ తరగతి: 8 11 12 16 17 20 22 26 28 29 30 33

I వ డివిజన్‌లో ఉత్తీర్ణులైనవారు 34 మాత్రమే

II వ డివిజన్‌లో ఉత్తీర్ణులు: 36 మాత్రమే

III వ డివిజన్ ఎవరూ ఉత్తీర్ణులు కారేదు

బి యల్ డిగ్రీ పరీక్ష

మొదటి తరగతిలో గాని, రెండవ తరగతిలో గాని ఎవరూ ఉత్తీర్ణులు కారేదు

మూడవ తరగతి 35 36 38 39 41 43 44 45 46 47 48 49 51.

బి ఎ హాలులో ఎన్నికల ఆఫీసు

మజ్రాసు నగరంలో ఎన్నికల కార్యక్రమం కోసం నెలకు అరువందల రూపాయల అద్దెమీద బిఎ హాలు పబ్లిక్ హాలును అద్దెకు తీసుకు నేందుకు నిర్ణయించడ జ్ఞప్తి ఇందులో ఎన్నికల ఆఫీసు మూడు నెలలపాటు ఉంటుంది. పోట రెక్కింపు మొదలైన కార్యక్రమాలు అక్కడే జరుగుతాయి.

మద్రాసు అసెంబ్లీ సమావేశం సమాప్తి

శ్రీ గోపాలరెడ్డి సమీక్ష

మద్రాసు, అక్టోబరు 27 మద్రాసు అసెంబ్లీ కార్యకులు నేడవాడి గోపాలరెడ్డిగారు సభ్యులకు ఉపాధ్యక్షులకు, పత్రికలకు, విడ్కోలు ఇస్తూ ఇల్లా చెప్పారు "పెద్దఎన్నికలముందు ఇదే కావచ్చు అభిమత సమావేశం గనుక అధ్యక్ష ఉపాధ్యక్షులకి మన కృతజ్ఞతలు తెలుపవలసిఉంది. 1952 మార్చిలో మళ్లీ మన సమావేశమై పడ్డేటుకు ఆలోచించినా అప్పుడు అంతా మిధ

అ ప్పు లు

అతి సులభమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును మీకు కావలసినది తెలుపుతూ కూపను యింగ్లీషులో వ్రాయండి Noble Bros Post Box No 23, Baroda

దక్షిణ రైల్వే

నూజివీడు టౌన్ టౌట్ ఏజన్సీ

నూజివీడు స్టేషన్ రైల్

హెడ్డుగా నున్న నూజివీడు టౌన్‌లో సదరన్ రైల్వే టౌట్-ఏజన్సీ పనిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి

2 సెట్టు 1 కి రు 10/-లు చెల్లించి చేయవలసిన సర్వీసులయొక్క పూర్తి వివరములు, సెరవేర్చవలసిన సాధారణ షరతులు, దరఖాస్తు ఫారము వగైరా మద్రాసు కి, సదరన్ రైల్వే చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసునుండి పొందవచ్చును మద్రాసులో ఈ రైల్వే సే-సూపర్టు అండ్ కాషియర్ కు రు 1 000/-లు డిపాజిట్టు కట్టి సదరు రసీదున్ను, దరఖాస్తు ఫారమునకు జతపరిచిన ఫారములో ఇక్కంటాక్టు క్లియరెన్సు ఎఫిడెవిట్టున్ను టెండర్లతో కలిపి పంపవలెను సదరన్ రైల్వే జనరల్ మేనేజరుచేత కంట్రాక్టరు సెలెక్టుచేయబడును వారి నిర్ణయమే ఖాయముగా నుండును గెలుపొందని టెండరుదారుల డిపాజిట్టు వారికి వాపసు చేయబడును గెలుపొందిన టెండరుదారు డిపాజిట్టు,అతను వ్రాసి యివ్వవలసియుండు కంట్రాక్టును నిర్వర్తించుటకు కట్టవలసిన డిపాజిట్టు క్రింద వుంచుకొనబడును

3. ప్రతి టెండరుదారు నూజివీడు రైల్వేస్టేషన్, నూజివీడులౌజ్ మ్యూకిలాయికి బదులుపుటకు మద్రాసు ప్రభుత్వమునుండి అధికారము పొంది తన పేరుతో రిజిస్టరు చేయబడిన రెండు లారీలు కలిగియుండవలెను ఈ షరతు సెరవేర్చకపోయినచో, టెండరు విరాకరింపబడును.

4 గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టరుగా సెలెక్టుచేయబడిన తేదినుండి 30 రోజులలోగా టౌట్ ఏజన్సీ పని ప్రారంభించవలసియుండును

5 టెండర్లు సీలుపేసిన కవర్లలో పంపవలెను కవరుమీద "Out-Agency at Nuzvid" అని సూపర్ స్క్రైబ్ చేసి 30—11—51 తేది సాయంత్రము 4 గంటలలోగా చేరులాగున పంపవలెను ఈ తేది తరువాత చేరు టెండర్లు గాని పైన తెలిపిన డిపాజిట్టు రసీదున్ను ఇక్కంటాక్టు పర్దఫీ కేట్టున్ను జతపరచి పంపని టెండర్లు గాని విచారింపబడవు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు 8

పశ్చిమగోదావరిలో నూలుమిల్లు స్థాపనకు ప్రభుత్వసహాయం

చేనేతవారికి నూలుసరఫరాకు ప్రభుత్వచర్యలు

కంట్రోలు వస్తువుల డైరెక్టర్ వివరణ

భీమవరం అక్టోబరు 26 మద్రాసు ప్రభుత్వం, కంట్రోలువస్తువుల డైరెక్టర్ శ్రీ విశ్వనాథ అయ్యర్ గారిని పశ్చిమ గోదావరిజిల్లా జాతీయ చేనేత కాంగ్రెసువారు గుడిమెట్ల గంగరాజు గారి నాయకత్వాన దర్శించి చేనేత వారి బాధకబాధకాలను తెలుపుతూ ఒక విజ్ఞాపన సమర్పించారు ఆ విజ్ఞాపనలోని కోర్కెలకు, డైరెక్టర్ విశ్వనాథ అయ్యర్ గారు సమాధానం చెబుతూ మద్రాసు రాష్ట్రానికి కేటాయించిన 22 వేలకేళ్ల నూలునూ సరఫరా చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూఉన్నదని నూలుకొరతి తీర్చడానికి జరిగిన పరిశోధిత ఫలితంగా తిరువాన్కూరు ప్రాంతంలో 2 లక్షల ఎకరాలలో పత్తి పంట పండించేందుకు అవకాశాలు కన్పిస్తున్నవని గోదావరి జిల్లాలో గూడా పత్తిపంట హెచ్చించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని తెలియజేశారు గోదావరిజిల్లాలో నూలుమిలు పెట్టడానికి పూనుకొంటే, గుంతికల్లు నూలుమిల్లుకు ప్రభుత్వం ఎంత సహాయం చేసిందో అంతి సహాయం చేస్తుందని విశ్వనాథ అయ్యర్ గారు అన్నారు

నూలు సలహాసంఘాలను అన్నింటిలో ఏర్పరచుటకు ఉత్తర్వు చేశామని చేనేత బట్టల ఎగుమతులకు అన్ని అవకాశాలు యిచ్చామని ఎగుమతి పర్మిట్లు తిరాస్సీలుదారుగూడా యివ్వవచ్చునని, చేనేత బట్టల ఎగుమతి అవకాశాలు పరిశోధించడానికి ఒక కమిటీని నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గూడా డైరెక్టరు గారు తెలియజేశారు

పశ్చిమ బెర్లిన్ జిల్లా చుట్టూ తూర్పు జర్మన్ పోలీసులు

బెర్లిన్, అక్టోబరు 25 తూర్పు జర్మన్ ప్రాంతం మ్యూలో, పశ్చిమ బెర్లిన్‌కి చెంది ఉన్న స్టయిన్ నూవెన్ ప్రాంతాన్ని తూర్పు జర్మన్ పోలీసులు ఈవేళ పూర్తిగా చుట్టుముట్టారు కిందటి గురువారంవాడు తూర్పు జర్మను పోలీసులు ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకొని, అమెరికన్ అధికారులు గట్టిగా అభ్యంతరం చెప్పటంవల్ల రెండురోజుల తరువాత ఖాళీచేసి ఉన్నారు

శాసనసభా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ

రాజీనామానివ్వక వేరేపార్టీలో చేరిన వారిపై చర్య

మదరాసు అక్టోబర్ 27 మదరాస్ శాసనసభా కాంగ్రెసు పార్టీ కార్యవర్గం ఈనాళ ఉదయం పార్టీ నాయకుడు శ్రీ ఎ యస్ కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను సమావేశమైంది శాసనసభ్యులలో సుమారు 22 మంది కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా నివ్వకుండా యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌గా శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి పక్షంలో చేరిన వారిని పార్టీనుండి బహిష్కరిస్తూ తీర్మానం చేశారు పార్లమెంటులో శ్రీ కళావంకట్రావు స్థానానికి శ్రీ వప్పెంట్లగంగరాజుగారిని అభ్యర్థిగా కేంద్ర పార్లమెంటరీబోర్డుకు సిఫార్సు చేశారు

పూరీ జగన్నాథ దేవాలయంలో హత్య?

కటక్ అక్టోబరు 26 - పూరీ జగన్నాథ దేవాలయంలో వంటమనిషిగా వున్న వోదూసాహు యీ ఉదయం దేవాలయావరణలో చచ్చి పడివున్నాడు ఇది ఎవాజమైన మరణం కాదని, హత్య అయివుండవచ్చు నని అనుమానిస్తున్నారు దేవాలయ వరణలో యీ దురంతం జరగడంచేత, సంప్రోక్షణ చేయాల్సి వుంటుంది ఈ సందర్భంలో 5 వేల రూపాల ఖరీదు చేసే భోగము ధూపాపితం చేయబడింది సాహు మృతిశరీరం కోయలివైకుంఠంవద్ద జగన్నాథస్వామి బలభద్ర స్వామివారి పాదరిసుభద్రల పాత విగ్రహాలు సమాధి చేయబడినచోటనే, పడి ఉన్నది

20 సంవత్సరాలకు ఒకసారి నవకలవర ఉత్సవం వస్తుంది ఆ ఉత్సవ సందర్భంలో దేవీ విగ్రహాలను ధూపాపితం చేస్తారు

సాహు మృతిశరీరం, వైద్యపరీక్షనిమిత్తం పంపబడింది ఇంతవరకు అరెస్టుయేమీ జరగలేదు దేవాలయ ఖజానాలో 214 రూపాలు దొంగిలింపబడినట్లుగూడా తెలుస్తున్నది స్వ వి

ఉత్తర ప్రదేశ్ ఎన్నికల సంఘం నుండి శ్రీ టాండన్ రాజీనామా

కాంగ్రెస్ అభ్యర్థులనిర్ణయంపై అనేకరాష్ట్రాల్లో వివిధవర్గాలమధ్య తీవ్రఅభిప్రాయ భేదాలు

లక్నో అక్టోబరు 26 కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడూ ప్రస్తుత కార్యవర సభ్యుడూ అయిన పురుషోత్తమదాస్ టాండన్‌గారు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు రాజీనామాను బోర్డు అధ్యక్షుడికి పంపాననీ, ఈ వేళ సమావేశానికి కూడా తాను హాజరుకాలేదనీ ఆయన నేటిరాత్రి విలేఖరులకు తెలియజేశారు

ఈ అంశాలను తెలియజేయటం మినహా ఆయన మరేమీ వివరించలేదు

ఆచార్య కాంగ్రెసునుంచి వైదొలగి మళ్లీ జేరినవర్గం నాయకులు శ్రీ కృపదత్తపలివాల్, కేశవదేవ మాలవ్యా జగన్‌ప్రసాద్ రావత్‌గార్లు నేడు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశంలో నుంచి నిరసన సూచకంగా నిష్క్రమించారు తమ వర్గానికి చెందినవారిలో ఒక్కరినైనా బోర్డు అభ్యర్థిగా తీసుకోలేదనీ, వీరు అన్నారు ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీబోర్డుకు నివేదిస్తామన్నారు బోర్డు అధ్యక్షుడు జుగల్ కిశోర్‌గారు 'తిరిగివచ్చిన' వారి సలహాలను హార్దికముగా పాటించటం జరిగినదని ప్రకటించారు

ఉత్తర ప్రదేశ్ శాసనసభకూ పార్లమెంటుకూ కలిపి మొత్తం 200 కు పైగా స్థానాలున్నవి ఈ విషయమై వచ్చిన 516 దరఖాస్తులను విచారించి పార్లమెంటరీ బోర్డువారు నేడు తుదిజాబితాను తయారుచేశారు ఇది బహుశా రేపోఎల్లుండో ప్రకటించ బడుతుంది

పంజాబ్ ప్రజాపార్టీ రాజీనామాలు

న్యూఢిల్లీ అక్టోబరు 26 పంజాబ్ కృషక్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యవర్గ సభ్యులంతా ప్రజాపార్టీ సభ్యత్వానికి రాజీనామాలు ఇచ్చారనీ, వారు తిరిగీ కాంగ్రెసులో జేరబోతున్నారనీ నేడిక్కడ తెలియవచ్చింది పంజాబ్ ప్రజాపార్టీ మాస్టర్ అబ్దుల్‌గనీ కాంగ్రెసు అధ్యక్షుడు పండితసెహూనాను నిన్న కలుసుకుని ఈ విషయం తెలియచేసినట్లు తెలుస్తున్నది

ఇప్పటికే కేంద్రపార్లమెంటరీబోర్డు పంజాబ్ కాంగ్రెస్‌లోని రెండు భిన్న వర్గాలు పంపిన జాబితాలను పరిశీలిస్తున్నది ఈ పరిశీలన పూర్తి అయి జాబితా ధృవపరచబడినదనీ, వర్గ సంబంధాలతో నిమిత్తం లేకుండా అభ్యర్థుల నిర్ణయం జరిగినదనీ, మొత్తం 126 ఎసెంబ్లీ స్థానాలకూ 16 పార్లమెంటు స్థానాలకూ అభ్యర్థులు ఎంచుకోబడ్డారనీ బోర్డు కార్యదర్శి రామచంద్ర నేడు జలంధర్‌లో ప్రకటించారు

మహారాష్ట్రం

పూనా అక్టోబరు 25 మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు రాగల ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా కొంతమందినీ కేంద్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీ సిఫార్సు చేసిందని యీ పేర్లజాబితాలో మార్పులు కొన్ని చేయవలెనని కేంద్ర ఎన్నికల బోర్డు సూచించినది తిప్పిలితింగా రాష్ట్ర కాంగ్రెసు వరాల్లో కొంత ఘర్షణ బయలు దేరింది ప్రదేశ్ కాంగ్రెసు కార్యవరమున్ను, ప్రదేశ్ పార్లమెంటరీ బోర్డున్ను అక్టోబరు 27 వ తేదీన పూనాలో జరుగుతూ ఒక జాయింటు సమావేశం జరుపుతున్నవి మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులు కొందరు ప్రస్తుతము ఢిల్లీలో ఉన్నారు వీరు రేపు ఢిల్లీనుంచి పూనాకు వస్తారు పూనాలో జరుగబోయే జాయింటు సమావేశములో కొంత తీవ్రఘర్షణ జరుగవచ్చును

బీహారు వ్యవహారం

న్యూఢిల్లీ అక్టోబరు 24 బీహారు కాంగ్రెసులోని శ్రీ కృష్ణసింహా వర్గానికీ, అనుగ్రహనారాయణ సింహా, వరానికి జరగుతున్న రాజీ సంప్రతింపులు విఫలమైనాయి బీహారు కాంగ్రెసును ఒకదారికి తీసుకొనే రావడానికి కాంగ్రెసు అధిపానవర్గందారు ఎంతెంతి తీవ్రచర్యలకు పూనుకోవచ్చునో అంతితి తీవ్రచర్యలను అవలంబించడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది

కాంగ్రెసు అధిపానవర్గంతో సంప్రతింపుల నిమిత్తం బీహారు కాంగ్రెసులోని ఇరుపక్షాలకు చెందిన కాంగ్రెసువాదులు దాదాపు 1000 మంది ఢిల్లీలో ఇప్పుడు పోగైవున్నట్లు తెలుస్తున్నది ఇక ఇదంతా చూసి కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీవారు ప్రత్యర్థివరాల వారోపవాదాలలో గాని, పెటిషన్ కౌంటర్ పెటిషనులలో గాని నిమిత్తం లేకుండా బీహారులో కాంగ్రెసు తిరస్కరించ నిలుపబడిన అభ్యర్థుల జాబితాను తామే స్వయంగా తయారు చేయ సంకల్పించినట్లు తెలుస్తున్నది

"ఆంధ్రప్రజాపార్టీ రంగా పార్టీతో కల్సి వ్యవహరించడం లేదు"

విధానం భగ్నమైనప్పుడు ఐక్యత అసాధ్యమంటూ ప్రకాశం పంతులుగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 26 శ్రీ ప్రకాశం టూరి ప్రకాశం పంతులుగారు యీ క్రింది ప్రకటన గావిస్తున్నారు

నేను జబ్బుగా నున్నపుడు నా ఆరోగ్యంకూర్చి ఆందోళనతో పత్రికలు నా విచారించి నాయెడ అనురాగము చూపినవారికి నేను కృతజ్ఞుడను దైవానుగ్రహంవల్ల మళ్ళీ నాకు పూర్తిగా ఆరోగ్యంకలిగి ప్రజాసేవ చేయటానికి పిలైపందుకు భగవంతునికి కృతజ్ఞుడనైయున్నాను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం రద్దుఅయిన మీదట మంత్రివర్గపక్షం అధికారబలంతో తమ ప్రతినిధిని రాష్ట్రకాంగ్రెసుకు అధ్యక్షుడిగా చేయడం జరిగినపుడు మేము కాంగ్రెసునువీడి ప్రజాపార్టీ పేరుతో స్వంతిపార్టీ ఏర్పరుచుకొన్నాము అపుడు ఢిల్లీలో కాంగ్రెసు డెమొక్రాటిక్ పార్టీ సాంఘికమై కొంతకాలం ఉండి రద్దయినది

శ్రీ కృపలాని, శ్రీ ఘోష్‌వంటి ప్రముఖులు కాంగ్రెస్ నుండితిరువాతివీడి పోయినారు పాట్నాలో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ పేర కొక అఖిల భారతిపక్షమును ఏర్పరిచారు పాట్నా సమావేశంలో పాల్గొన్నవారిలో శ్రీ రంగాగారుకూడా ఉండినారు

ఆ తరువాత శ్రీ రంగాగారు యేవో స్వంతికారణాలవల్ల కృషికార్‌లోక్ పార్టీ అనే పేరుతో ప్రత్యేక పార్టీ ఏర్పాటు చేసుకొన్నారు ఈ పార్టీవారు ప్రజాప్రతినిధుల సభకు, అసెంబ్లీకి పార్టీరిక్షణ అభ్యర్థులను నిలుపతీర్మానంచేశారు దీనినిబట్టి శ్రీ రంగాగారు ప్రజాపార్టీకి విరుద్ధముగా పని చేయ పూనియున్న సంగతి విదితమగుచున్నది అయితే మేము మాత్రం పాట్నాలో నిర్ణయమైన ప్రజాపార్టీ నిర్మాణ విధానమునకు లోనై దాని శాఖగా వ్యవహరిస్తున్నాము మేము ఆంధ్రలో ప్రజాపార్టీకి ఆడ్‌హాక్ కమిటీలను ఏర్పాటుచేయకుండా ఆటంకపరచటానికి రంగా పక్షంవారెంతో ప్రయత్నించారు ఆయన ఆతని అనుచరులు తమ పార్టీనే పలుచోట్లలో పలుపేర్లతో స్థాపించుకొని మేమిద్దరం ఎన్నికలలో కలిసి పనిచేస్తామని చెబుతూ అభ్యర్థులను కూడా నిలబెట్టుచున్నారు నేను శ్రీ రంగాగారితో ఎన్నికలలో కలిసి పనిచేసేందుకు ఎట్టి ఏర్పాటు చేసుకోలేదు ఆంధ్ర ప్రజాపార్టీ అఖిల భారత కిసాన్‌మజ్దూర్ పార్టీ శాఖగానే వ్యవహరిస్తూ ఉన్నది అందువల ఆశయాలలోను లక్ష్యాలలోను విభేదాలుకల శ్రీ రంగాపార్టీతో యీ పార్టీకి ఎన్నడూ పొత్తుకుదరదు రంగాపార్టీకి ప్రజాపార్టీకి సమాన ఆశయాలేవీలేవు ఈ ఉభయ పార్టీలకు సమానమైన అభ్యర్థులన నిర్ణయించుటకు మేమెన్నడూ ఒప్పుకోలేదు మేము ఉభయులూ కలిసి పనిచేస్తున్నామని శ్రీ రంగాగారు అతని అనుచరులు ప్రచారం చేయడం నిజాన్ని కప్పిపుచ్చడమే అనవలెను నేను జబ్బుగానున్న సమయంలో యిట్టి అసత్యప్రచారం జరిగింది తరువాతి నాకు ఆరోగ్యం కుదిరినమీదటి మా పార్టీ కార్యవర్గం 22 23 24 25 తేదీలలో సమావేశమై 80 అభ్యర్థులవరకు నిర్ణయించింది మిగతా స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం 30 వ తేదీలోగా జరిగి కేంద్రకార్యవర్గానికి పంపగలము

కడపజిల్లాలో కమ్యూనిస్టు-ప్రజాపార్టీల సహకారం

ప్రొద్దుటూరు అక్టోబరు 22 కమలాపురం నియోజకవరంలో ప్రజాపార్టీ అభ్యర్థి నర్రెడ్డి శంభురెడ్డిగారు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి వర్రెడ్డి శివరామిరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపర్చ వుద్దేశ్యంతో తమ అభ్యర్థిత్వాన్ని వుపసంహరించుకొన్నట్లు తెలుస్తున్నది జమ్మలమడుగు తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిఅయిన వై ఈశ్వరరెడ్డిగారు తమ అభ్యర్థిత్వాన్ని వుపసంహరించుకొని ప్రజాపార్టీ అభ్యర్థిని బలపరచబోతున్నట్లు తెలిసింది

ఈ జిల్లాలో కమ్యూనిస్టు,ప్రజాపార్టీలకు ఒప్పందం కుదిరినట్లు రూఢియైన వార్తలు అందాయి (స్వ వి)

సర్వోదయ లోకసేవకపార్టీ అభ్యర్థులు

ఉత్తరమద్రాసు పట్టభద్రులనియోజక వర్గంనుంచి పెమ్మరాజు సుబ్బారావుగారు "సర్వోదయ అభ్యర్థి" గా నియమితులైనారు

కాపట్ల నియోజకవర్గంలో ఈ పార్టీవారు వేమవరపు వెంకటేశ్వర్లుగారిని బలపరుస్తారట

భద్రాచలం నియోజకవర్గంలో పీటర్ల జాబితా యీ 12వ ప్రకటించారు

దక్షిణ రైల్వే

1952 కాలెండరు సంవత్సరములో బెజవాడ కృష్ణా బ్రిడ్జి మీద టోల్సు వసూలు చేసుకొనుటకు టెండర్లు

1952 కాలెండరు సంవత్సరములో బెజవాడ కృష్ణా బ్రిడ్జి కాలిబాటమీద టోల్సు వసూలుచేసుకొను హక్కుకు మద్రాసు 3, సదరన్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసులో 1951 వ సం॥ నవంబరు 21-వ తేదీ బుధవారము మధ్యాహ్నం 12 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును

సెట్టు 1 కి రు 10/-లు చెల్లించి మద్రాసు 3 సదరన్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసునుండి కంట్రాక్టు షరతులు గల నోటీసు, టెండరు ఫారములు పొందవచ్చును -

కే ఎల్ క్రాఫర్డు,
చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు,
16 10 1951 మద్రాసు 8

ఆయుర్వేద ఇంజక్షనులు
సమస్తఆయుర్వేద మహౌషధాలతో తయారైనవి
మోతీపంచామృత
ఆంధ్ర నైజాం దత్తమండలములకు
వెంకటరమణ మెడికల్ హాల్
మార్కెట్ రోడ్డు విజయవాడ
ఉత్తరోత్తర పనంబుల్ కొనవలయును
విజయవాడ, విజయవాడ ఆర్డినెన్సు ఫ్యాక్టరీ
ఏటంబట్ల వారిచ్చు నూర్యనారాయణమూర్తిగారు పొందూరు ఏ వి కోటయ్యగారు చీరాలవారి పేట ఏ ఎల్ పురుషోత్తమగారు కొమ్మూరు కాకర్ల-వెంకటవరనయ్యగారు పికి ద్రావిడు

పాలసుగంధిలేహ్యం
సవామెహములు మేహపొడులు మచ్చలు, కురుపులు దర్మవ్యాధులు తుమ మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను ఖండించుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు దాలును 20 తులముల డబ్బీకు 2-0-0 పోస్టేజి ప్రత్యేకము
పి సి ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద పదార్థాలు పెరిదేవి (నెల్లూరు జిల్లా)

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలోగుణము
శశ్వర ఫార్మసీ, రాజమండ్రి.



For healthy Skin insist on

THE GENUINE NEEM OIL SOAP
A Calchemico PRODUCT
మద్రాసు ఆఫీసు:
5/149, బ్రాడ్వే, జి టి మద్రాసు

KRISHNA LABORATORY
VIJAYAWADA

జనత హెయిర్ ఆయిల్
తల నూనెలో మిక్కిలి శ్రేష్ఠమైనది
లక్షలాది ప్రజలచే ఉపయోగింపబడి
ప్రసిద్ధిగాంచినది
అన్ని పట్టణములలోను దొరకును

(బహిష్టు) ఏ హెచ్చుతువలన ఆగిపోయినను విరుపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టరు) చేరించినచో ఒక్కరోజులో తిరిగి యథావకరము మొదలుపెటును రు 7 0-0 వ తాదోరమునకు వర్షతి కాత్కాలికము రూ 4/ ఎంకాంము రూ 7 8 0 వి ప అణాలు 14.

(ఒరుబీజము) ఏ పక్షు కాయ కాలు ఒరుబీజము వాకరోగము వి హెచ్ ఆయిర్‌తో వె దనే నివారి పబడును మొదటి పూటనొప్పి వాపు తీవ్రమే పోవును రు 4 లోపికి ము డు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 2.
స్టాకిస్టులు: మెస్సర్సు మిలా అండ్ మిల్లర్ 157 బ్రాడ్వే మద్రాసు

కాశ్మీర్
అన్నిదగులకు ఔషధమైనది
గీకొండ & కో, రాజమండ్రి

మీ బిడ్డలు
రోగవిముక్తులై
ఆరోగ్యవంతులై
బలిష్ఠులై
మీ కౌందము
గూర్చుకోదలరా!!! GRIPELIX
బిడ్డల దివ్యామృతమగు గ్రైపెలిక్స్
నే విడువక వాడండి ముఖవకండి
Mfrs Synthetic Medical Products
Madras 10 Ongole
Stockists
Standard Drug & Chemicals Co
131 Nammappa Nack St. Madras

దక్షిణ రైల్వే గ్రెయిను పాపులకు పరుకులను సప్లయి చేయుటకు టెండర్లు

గ్రెయిను పాపులకు దిగువ పరుకులు సప్లయి చేయుటకు ఒక్కొక్క జోనుకు ఒక్కొక్క పరుకుకు విడివిడిగా టెండర్లు, చేర్కన్, జాయింట్ పర్చేజింగు బోర్డు, సదరన్ గ్రూప్ C/o సూపరింటెండెంటు, రైల్వే గ్రెయిన్ పాపులు సదరన్ రైల్వే, మద్రాసు లీచిస్టిక్ బిల్డింగ్సు మద్రాసు 1, వారిచే 19-11-51 తేది పాయంత్రము 8 గంటలవరకు తీసుకొనబడును

2 జోన్ 1 సదరన్ రైల్వే మద్రాసు, కావలసిన పరుకులు

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) కనగపప్పు
(4) పెసరపప్పు
(5) నువ్వులనూనె
(6) పుప్పు

3 జోన్ II సదరన్ రైల్వే తిరుచునాపల్లి! కావలసిన పరకులు

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) కనగపప్పు
(4) పెసరపప్పు
(5) నువ్వులనూనె
(6) కొబ్బరినూనె
(7) పుప్పు

4 టెండర్లు పెట్టదలచినవారు తమ టెండర్లను నిర్ధిత ఫారములో పంపవలెను ఫారము ఖరీదు క్రింద రు 1/- (ఒక్కొక్క జోనుకు ఒక్కొక్క పరుకుకు) మద్రాసు, పార్కు టౌన్, సదరన్ రైల్వే పే-మాస్టరు and కాషియర్‌కు చెల్లించి దిగువ పంతికముదారు ఆఫీసు నుండి షెడ్యూలు స్పెసిఫికేషనులో పాటు టెండరుఫారము పొందవచ్చును టెండరు ఫారము ఒకరికి మరియొకరికి మార్చు కొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు

నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేసినచో టెండర్లు విచారింపబడును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రోఫార్మా దిగువ పంతికం దారు ఆఫీసునుండి ఉచితముగా పొందవచ్చును

పన్ను విధింపదగిన ఆదాయము లేక అందువల్ల టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రోఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆవిధముగా ఒక ప్రమాణ మూలకమైన అఫిడవిటును వ్రాసి దాని యదార్థతను గురించి అందుకు సంబంధించిన ఇన్‌కంటాక్సు ఆఫీసరుచేత గూడ పంతికముచేయించి పంపవలెను

నోటు - ఏ టెండరైనను అంగీకరించబడిన తరువాత, గెలుపొందిన టెండరుదారు, ఆయా జోనుకు సంబంధించిన ఆఫీసరు ఇన్‌చార్జి (గ్రెయిన్ పాపులు) గారితో కంట్రాక్టు వ్రాసుకొనవలసి యున్న దనువిషయము టెండరుదారులు స్పష్టముగా తెలిసికొనవలెను

చేర్మన్
జాయింట్ పర్చేజింగ్ బోర్డు
(సదరన్ రైల్వే, & బి ఎన్ రైల్వే)
సూపరింటెండెంటు ఆఫీసు, రైల్వే గ్రెయిన్ పాపులు, సదరన్ రైల్వే మద్రాసు లీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1 26-10-1951

విల్లివాకము తెలుగు పాఠశాల సహాయార్థము
4—11—51 తేది ఆదివారము రాత్రి 9 30 గంటలకు
చిత్తూరు శ్రీ సాయిబాబా టాకీసులో పేరుపొందిన పెక్కు పేరియటు వటులచే ఖిల్జీరాజ్య పతనము అను తెనుగు నాటకమును
మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గారైన గౌరవనీయులు శ్రీ ఆర్ బి రామకృష్ణరాజులుంగారి యాజమాన్యమున ప్రదర్శింపబడును ఎ యస్ పి రావు అధ్యక్షులు,
శ్రీ కనక దుర్గా తెలుగు స్కూలు సొసైటి, రిజిస్టర్డు

ఆదరిరచు యేసు - I
లోక పాపములంకొరకు బలి కాగోరి వచ్చిన యేసు ప్రభువు నేను తత్తరపడి ఎక్కడికిపోవుచున్నావు? నీవు పోవు చోటికి మార్గము తెలియ దనిరి అందు కన్న ఎవరును అక్కడికి రాలేరు నియ్యకుడి దేవునియందు విశ్వాస వచ్చి మిమ్మును తీసుకొనిపోవుదునని పూర్తిగా తెలుసుకొనగోరిన ఈ అడ్రసునువ్రాయండి "The Roses" Kotagiri Nilgiris(MadhuraiDt)

శతమూలికాదిలేహ్యము
40 తు-రు 18-0-0
లోహభ్రకసింధూరముతో, కర్పూరాలతో తయారుచేయబడినది
ఈ లేహ్యము పురుషులకు సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను శరీరమున బయలుదేరు పొడలు మచ్చలు 20 మేహములను; 18 కుష్ఠువులను ఫీల పితుకుతూ ఖనుమలు నష్టసంతానము మార్చి చక్కని సంతానము కలుగజేయును
శ్రీ భుజంగరాయ వైద్యశాల తాళ్లరేవు తూర్పు గోదావరి జిల్లా

వినోబాజీ దౌత్యం స్వామీజీ విశ్వాసం

రాజమండ్రి సభలో స్వామీ సీతారాం ప్రసంగం

రాజమహేంద్రవరం అక్టోబరు 24 "ఆంధ్రరాష్ట్ర స్థాపన విషయంలో వినోబాజీ మాటలను కూడా పండిట్ నెహ్రూ పాటించక, వినోబాజీ కృషి సఫలం కాకపోతే ఏం చెయ్యాలి? అని అనేకమంది అడుగుతున్నారు నాకు అసలు యీ అనుమానమే లేదు ప్రపంచంలోని అందరి మన్ననలు పొందిన నెహ్రూ వంటి మహనీయుడు వినోబాజీవంటి ప్రముఖుని కిచ్చిమాటను పాటించక పోతాడని ముందు మనం అనుమానించరాదు అంతకూ అటువంటి పరిస్థితి యేర్పడితే వినోబాజీ నేనూ కలిసి గాని, ఆయన ఒక్కడేగాని, నేనొక్కడేగాని తిరిగి కార్యక్రమం నిర్వహించగలేము అంతవరకూ యీ విషయంలో ఎటువంటి అనుమానాలు పుంచుకోనవద్దని ఆంధ్రులందరకు నా సలహా" అని స్వామీ సీతారాం గారు నిన్న సాయంత్రం యిచ్చిన శ్రద్ధానందఘాటులో డా॥ ఏ బి పాగేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో హెచ్చరించారు సీటి జాతీయ యువజన సంఘం వారీ సభ ఏర్పాటు చేశారు స్వామీజీ యింకా యిలా అన్నారు

"ఈమా ఉద్యమం వల్ల ఆంధ్రదేశంలో కొంత నూతన చైతన్యం కల్గింది ఇతర ప్రాంతాలలో కొద్దిపాటి ప్రచారమే జరిగినదని చెప్పాలి ఇప్పుడు మన రాష్ట్ర నిర్మాణ సమస్య వినోబాజీ మధ్య వర్తిత్వం క్రిందవుంది అక్టోబరు 2 జనవరికి రాష్ట్రం సిద్ధిస్తే మన రాష్ట్రానికి చాలా ప్రాముఖ్యత వుంటుందని ఆశించాం - కాని అలా జరగలేదు ఇప్పుడు ఆంధ్రులు ఏం చెయ్యాలికి? సిం హాచలంలో చెలరేగించిన విప్లవజ్యోతి ప్రతి ప్రాంతంలోని ప్రతి పట్టణానికి, పల్లెకు కుటుంబానికి వ్యక్తియొక్క హృదయాంతరాళంలోకి ప్రాకి జేదీప్యమానంగా ప్రకాశించాలి ఈ జ్యోతివెంట స్త్రీలు పురుషులు విద్యార్థులు అంతా బయలుదేరి యీ ఉద్యమం వ్యాపింపచేసి ఆంధ్రరాష్ట్ర స్థాపనే కాక, సర్వోదయ సిద్ధాంతాల స్థాపన కూడ జరిగేవరకూ యీ జ్యోతిని అఖండ జ్యోతిగా వెలిగించాలి

రేపు జరిగే ఎన్నికలలో ప్రజలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి సర్వోదయ సిద్ధాంతాల వ్యాప్తికి ఎవరు ప్రమాణం చేస్తారో వారికే ప్రజలు తమ ప్రతినిధులుగా ఎన్నుకోవాలి అటువంటి సమర్థులు ఎన్నిక అయ్యేటట్లు యీ 3 నెలలూ తీవ్రమైన ప్రచారం జరగాలి ప్రజలు యీ కార్యక్రమంలో దిగడానికి ఎదురుగా వున్నారో లేదో తెల్సుకుందామనే నేను సంచారం చేస్తున్నాను ఆంధ్రులంతా వెంటనే కార్యక్రమంలోకి దిగవలసిందని కోరుతున్నాను

తర్వాతి నేతి చలపతి రామలింగారెడ్డిగార్లు మాట్లాడుతూ స్వామీజీ కోరిన ఆంధ్రరాష్ట్రం వెంటనే సిద్ధించేటట్లు సర్వోదయ లక్ష్యాలు సాధింపబడేటట్లూ ఆంధ్రులంతా కృషిచేయాలని కోరారు (స్వ వి)

నర్సీపట్నం

నర్సీపట్నం అక్టోబరు 24: శ్రీ నేతి చలపతి రామలింగారెడ్డి ప్రభృతులతో గలసి స్వామి సీతారాం ఈ 20 తేదీన యిక్కడికి వచ్చారు పుర జనులు వారికి ఘనస్వాగతం మిచ్చారు ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో, స్వామి జీ ప్రసంగిస్తు ఆంధ్ర రాష్ట్రం ఆంధ్రుల జన్మహక్కని గ్రామ గ్రామాన చాటుటకు దీక్షా సంఘాలు విరివిగా యేర్పడాలని సింహాచలంలో చెలిగిరిచిన విప్లవజ్యోతిని, పల్లెపల్లెకూ తీసుకొనివెళ్ళి ప్రజానీకంలో రాష్ట్రప్రబోధం గావించాలని ఉద్బోధించారు

పురప్రముఖులు రు 141/ లున్నా శ్రీ కిల్లాడ రామమూర్తి నాయుడు 116/ లున్నా స్వామీజీకి సమర్పించారు

ఢిల్లీ ఆంధ్ర విద్యార్థి సంఘం

ఢిల్లి, అక్టోబర్ 24 గతసంవత్సరం స్థాపించిన ఢిల్లీ ఆంధ్ర విద్యార్థి సంఘ సభ్యులు యిటీవల పాలిటెక్నిక్ ఆవరణలో ప్రథమ సమావేశం జరిపారు సంఘాధ్యక్షుడు ఆలం లక్ష్మయ్యగారు సభకు ప్రత్యేక ఆహ్వానంపై వచ్చిన డా॥ పి వరసింహయ్యగారిని సభికులకు పరిచయంచేశారు వరసింహయ్యగారు కేంద్ర విద్యాశాఖలో వున్నతి పదవిలో వున్నారు ఈ సంఘం అనులుజరిపే కార్యక్రమాలపట్ల వరసింహయ్యగారు తమ హర్షాన్ని వెలిబుచ్చారు కార్యదర్శి అక్క పెద్ది మదనమోహనరావుగారి వందనాలతో సభ ముగిసింది

కమ్యూనిస్టు సి వి కె రావు అరెస్టు

కాకినాడ అక్టోబరు 26: ఇంతి వరకూ అజ్ఞాతవాసంలోవున్న కమ్యూనిస్టు సి వి కె రావును స్థానిక పోలీసులు యీ సాయంకాలం 7 గంటలకు అరెస్టుచేశారు పార్లమెంటుస్థానానికి పోటీచేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థిని బలపరచుటకు యీ సాయంకాలం సాంబమూర్తి పార్కులో యేర్పాటు చేయబడిన బహిరంగసభలో సి వి కె రావు ఉపన్యసిస్తుండగా యీ అరెస్టు జరిగింది స్వ వి

విజయవాడ పి సి స్టోర్సు వ్యవహారాలు

సంజాయిషీ కోరుతూ డైరక్టర్లకు రిజిస్ట్రార్ నోటీసు

విజయవాడ అక్టోబరు 26 విజయవాడ పి సి స్టోర్సు నిర్వాహక సంఘాన్ని ఎందుకు రద్దు చేయరాదో తెలుపవలసిందిగా డైరెక్టర్లకు అక్టోబర్ 23 నాడు, సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ కె సి రెయార్ ఉత్తరువులు చేశారు ఆ వుత్తరువులోని విషయాలు ఇవి "విజయవాడ పి సి స్టోర్సు వ్యవహారాలు కొంతకాలం నుంచి చాలా అసంతృప్తిగా నడుస్తున్నవి 7-10 50 నాడు డైరెక్టర్లు చేసిన ఒక తీర్మానాన్ని సారం శ్రీ వి కేశవరావు శ్రీ అట్టా రత్నయ్య బొంబాయికి వెళ్ళి రూ 157936-14 0 విలువైన సరుకుల్ని కొనుక్కొనివచ్చారు వీరు చేయదగు ఖర్చుకు పరిమితిని తీర్మానం సూచించలేదు పైగా ఈ సరుకులను సోర్సు యొక్క అవసరాలను గమనించకుండా కొనుక్కొనివచ్చారు ఇందులో రూ 108462 7-0 ఖరీదైన గుడ్డలశేరం క్రింద వెచ్చించారు ఈగుడ్డలో కొంత భాగాన్ని లక్ష్మీ సిల్క్ ఎంపోరియం వారికి, తిక్కువధరకు అమ్మి సోర్సు శ్రేయస్సుకు విరుద్ధంగా ప్రవర్తించారు పైగా ఐస్‌క్రీంపార్లర్ కలిగివున్న ఒక డైరెక్టరు లాభకోసం కొన్ని అపారపుడబ్బాలను కొనుక్కొని వచ్చారు. అతడు వెంటనే డబ్బు చెల్లించలేదు దీనిమీద సహకార సంస్థల సబ్-రిజిస్ట్రార్ విచారణ ప్రారంభించిన తర్వాత కొంతడబ్బు చెల్లించాడు స్టోర్సుకి ఒక బ్రాంచీని పెట్టి అక్టోబర్ 1950 నుండి అద్దెకట్టున్నారు, కాని బ్రాంచి పని చేయటం 9 8 51 నాడు ప్రారంభమయింది

చాలా కాలయాపన జరిగినతర్వాత కొత్త డైరెక్టర్లను ఎన్నుకోటానికి 7-10-51 వాడు సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేశారు వచ్చినవారి సంతికాలను తీసుకొంటుండగా, కొందరు సంతికాల పుస్తకాన్ని లాక్కుపోయారు అగ్నిక్షుడు అప్పుడు సమావేశాన్ని 28-10 51 వాయిదావేశారు తర్వాత కొందరు సభ్యులు మరొకచోట సమావేశమై కొత్త డైరెక్టర్లను ఎన్నుకొని, దౌర్జన్యంగా ఆఫీసును స్వాధీనం చేసుకున్నారు ఈ పని చేసినవారిలో ఉన్న శ్రీ వి కేశవరావు, శ్రీ అట్టా రత్నయ్య పైన పేర్కొన్న నష్టపరిహారానికి బాధ్యులు పైగా అధ్యక్షుడు సమావేశాన్ని వాయిదా వేసినతర్వాత వీరు వేరే ఎన్నిక జరుపుకొనటం నియమవిరుద్ధం 31-10-51 లోపల పై ఉత్తరువుకు ఆక్షేపణలు ఉన్న డైరెక్టర్లు రిజిస్ట్రారుకు తెలుపుకోవాలి" అని ఉత్తరువులో ఉన్నది స్వ వి

మోమినాబాదుకు త్వరలోనే ఒక క్షయ ఆస్పత్రి

ఏటా 1½ లక్షల రూ ఖర్చుకు అంగీకారం

హైదరాబాదు అక్టోబరు 25 ఏటా లక్షన్నర రూపాయలఖర్చుతో ఆంధ్రాలో వీడ్ జిల్లాలోని మోమినాబాదులో త్వరలోనే ఒక మొదటి తిరగతికుయ ఆసుపత్రిని, జనరల్ ఆస్పత్రిని హైదరాబాదు ప్రభుత్వంవారు వెల్పల్ల నున్నారని ఆరోగ్యమంత్రి ఘూల్చంద్ గాంధీగారు ఇవాళ ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పారు సదరు ఆసుపత్రిలో పరికొత్త ఆధునిక పరికరాలన్నీ సాంగోపాంగంగా అమర్చబడుతాయని కూడా ఆయన అన్నారు

ఇండియా-చైనా సుహృద్భావ సంఘం

హైద్రాబాద్ శాఖ

హైదరాబాదు, అక్టోబరు 19 నిన్న తిదివం "ప్రజాశక్తి" పత్రిక కార్యాలయంలో ఇండియా - చైనా సుహృద్భావసంఘం (హైద్రాబాదుశాఖ) కార్యకర్తల సమావేశం జరిగింది

హైద్రాబాగుకు వచ్చేనెల 16 వ తేదీన రాబోతున్న "చైనా కల్చరల్ డెలిగేషన్" వారికి సైంఘంవారి తరపున స్వాగతి మిచ్చుటకు తీర్మానించబడింది ఆ మరుసటిదినం థియాసఫికల్ హాలులో వారి గౌరవార్థం బహిరంగసభ చిత్రప్రదర్శనం జరుగుతాయి

పైకార్యక్రమాలకుగాను ఒక ఆహ్వానసంఘం కూడా ఏర్పరచబడింది "ప్రజాశక్తి" సంపాదకులైన ఎస్ ఎ రషీదుగారు ఆ ఆహ్వానసంఘానికిఅధ్యక్షులుగా ఎన్నుకోబడిరి (స్వ వి)

మునీంఖాన్ విడుదలపై సుప్రీంకోర్టుకు అప్పీలు

హైకోర్టుకు అడ్వొకేట్ జనరల్ అర్జీ

హైదరాబాదు, అక్టోబరు 23 — పోటుల్లాఖాన్ హత్యకేసులో ముద్దాయియైన మునీంఖాన్‌ను మరియు వ్యాయమూర్తి శ్రీనివాసాచారిగారు విడుదలచేసిన విషయమై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయుకోవడానికి అనుమతికోరుతూ అడ్వొకేట్ జనరల్ రాజారామయ్యగారు హైదరాబాదు హైకోర్టులో ఇవాళ ఒక అర్జీ దాఖలు చేసుకొన్నారు

కర్నూలులో నీటిసరఫరా

బాగుచేయించమని న్యాయవాది సంఘంవారి అభ్యర్థన

కర్నూలు, అక్టోబరు 23 ఈ పట్టణంలో నీటి సరఫరా అందక ప్రజలు కష్టాలు బాధలు పడుతున్నారనీ రెండేండ్ల క్రితమే అదనంగా కట్టిన రెండు ఫిల్టరు బెడ్డుల నిర్మాణంలో లోపం వున్నందువల్ల పరిస్థితి యింతకు హీనంగా వున్నదనీ, మొన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి లక్ష్మీరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైన సానిక న్యాయవాది సంఘంవారు తాము చేసిన తీర్మానంలో పేర్కొన్నారు తక్షణం ప్రభుత్వం తగు శ్రద్ధవహించి యీఫిల్టర్లు వుపయోగపడేటట్లు చేయవలని అభ్యర్థించారు ఈ సందర్భంలో ఆరోగ్య శాఖ మంత్రి, ఆశాఖ కార్యదర్శులను కలుసుకొని విన్నవించేందుకు ముగ్గురు సభ్యులతో ఒక వుపసంఘాన్ని ఏర్పాటుచేశారు

ఈ పట్టణంలో విపరీతంగావున్న దోమలబాధ తొలగించటానికి పురపాలక సంఘంవారు పాఠశాలలు కార్యాలయాలలో వేకోళ (తిప్కచర్రీలు పుచ్చుకొని) వ్యక్తుల వివాహాలలో కూడా డి డి టి చల్లించే ఏర్పాట్లు చేయాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు (స్వ వి)

కర్నూలువారికి జలాభంగం

నివర్తి వెంకటసుబ్బయ్యగారు ఇటుల తెలుపుతున్నారు: "ఇప్పుడు ప్రభుత్వం ప్రచురించిన కృష్ణా పెన్నారు ప్రాజెక్టు ప్రణాళికలో గొర్తికనుమ స్కీము లేకపోవటం కర్నూలు వారికి అశాభంగాన్ని కలిగించింది గొర్తికనుమ స్కీమునకు పూర్తిగా దర్యాప్తు చేయించాలి గొర్తికనుమస్కీము అమలుచేస్తే కంభం, మార్కాపురం దర్శి కనిగిరి మున్నగు తాలూకాలకు లాభం వస్తుంది ఇది ఇంజనీరింగ్ దృష్ట్యా అసాధ్యమని చెప్పవస్తుంది ఎందుకు పూర్తిగా దర్యాప్తు చేయించరాదు' గొర్తికనుమ స్కీముకు స్వస్తి చెప్పడం ధర్మంగాదు దీన్ని పూర్తిగా దర్యాప్తు చేయించి, దక్షిణాది కార్యక్రమం తిగ్గించినా గొర్తికనుమ స్కీమును కృష్ణా పెన్నారులో చేర్చాలి

దుమ్ములేవని రోడ్లు

నిర్మాణానికి ప్రభుత్వగ్రాంటు

కర్నూలు, అక్టోబరు 23 ఈ పట్టణంలో 17 దుమ్ములేవని రోడ్లు చేయటానికి ప్రభుత్వం రు 3 లక్షల 88 వేలు మంజూరు చేసినట్లు యీ పురపాలక సంఘంవారి 1950 51 పరిపాలన నివేదికలో పేర్కొన్నారు గత శనివారం చైర్మన్ మహబూబ్ అలీఖాన్ గారి అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ అత్యవసర సమావేశంలో యీ పరిపాలన నివేదికను సభ్యులు ఆమోదించారు ఆ నివేదికలో దిగువ అభిప్రాయాలూడా వున్నాయి

డబ్బులేని కారణంచేత నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని ప్రవేశపెట్టలేదు పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్ష జరుగలేదు ఈ ఏడు హైదరాబాదునుండి దిగుమతి అయిన ఒక కలరాకేసువల్ల యిక్కడ 7 కలరా చావులు సంభవించాయి మళ్ళా చిలక్కూడా 6 గురు చనిపోయారు మలేరియా నివారణకు ఆరోగ్యశాఖవారు తగు చర్యలు తీసుకొంటున్నారు నీటిసరఫరా యిప్పుడున్న స్థితిలో మనిషి 1 కి 6 గాలన్ల నీటినైనా సరఫరా చేయలేక పోతున్నారు

పట్టణపు విస్తీర్ణం మరోక మైలు పొడిగించనిమ్మని పురపాలక సంఘం అడిగిన దానికి ప్రభుత్వం నిరాకరించింది (స్వ వి)

హైద్రాబాదు రోడ్డు రవాణా సర్వీసులు

సంవత్సరాంతంలోగా ప్రభుత్వ స్వాధీనం

హైదరాబాదు, అక్టోబరు 24 నవంబరు 5 వ తేదీన నిజాము స్టేటు రైల్వే సెంట్రల్ జోనుతో కలిసిపోబోతున్న కారణంగా, నేటదాకా ఏజన్సీ మరతుల మేరకు రైల్వేమంత్రి వరంవారు చూస్తూవచ్చినసంస్థానరోడ్డు రవాణా సర్వీసుల నిర్వహణను హైదరాబాదు ప్రభుత్వంవారు ఈ సంవత్సరాంతం లోపల తామే తీసుకొని ఒక కార్పొరేషనుద్వారా వాటియాజమాన్య జరిపించడానికి నిశ్చయించారు

బెంగుళూరు హైద్రాబాదు దారిలో విమాన ప్రమాదం

హైదరాబాదు అక్టోబరు 25 హైదరాబాదుకు రావడానికి నిన్న ఉదయం 10 గంటలకు బెంగుళూరి నుంచి బయలుదేరిన ఒక ప్రయివేటు విమానం (రెండే రెండు సీట్లది) ఇక్కడికి 80 మైళ్ళు దూరాన, అకస్మాత్తుగా ఇంజను చెడిపోయినందువల్ల, బలవంతాన భూమికి దిగిపోవలసివచ్చింది అప్పటికి అందులో పైలట్ అనే ఒక అమెరికన్ మాత్రమే ఉన్నాడు విమాన మేమయినా దెబ్బతిన్నదీ లేనిదీ ఆదివరకు లింకా తెలియవు

నిన్నటిదినం ఆదివారం యిక్కడికి సకాలంలో రాకపోయేటప్పటికి దానిని వెదకడానికై అన్వేషణ దళాలు వెళ్లాయి జాడ మాత్రం ఈ విమానం ఉనికిని తెలుసుకొన్నారు

రేడియో

అక్టోబరు 29 సోమవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు (ఎ) వరె 8 అంగమున వా

మ 1 మద్రాసు బి) వరె 1 80 మద్రాసు (ఎ) వరె 1 40 హిందీలో వా 1-50 తెలుగున వా 4 ఛత్రపతి (బి) అప్పాదేశ్ వల్లాయుద మూవరత రచన పురిపండా అప్పలస్వామి విశేషాలు ప్రసారం బాబుల్ దులారీ

సా 5 30 శ్రీలక్ష్మి వెంకటేశ్వరరావు 5-50 ఎ జయలక్ష్మి వీణ 6-10 సాధిక ప్రవచనము వాతావరణము 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామసుల కార్యక్రమం లోకయాత్ర నూలు పరిశ్రమ ప్రసంగం ఎస్ వి సుబ్రహ్మణ్యశర్మ వస్త్రాన్న వకనము పాలిక్రాత రచన పురిపండా అప్పలస్వామి విశేషాలు ప్రసారము దరలు వాతావరణము 7 తెలుగున వా 7 15 గ్రామసుల కార్యక్రమం పాలపుస్తకం కథావిక రచన వేలూరి సహకారాన 7 30 వ గీతకళలు 7 45 సాహిత్యసంప్రదాయము అత్మ వి ద వరమ్తుల ప్రసంగ 8 దీక్షితుల నాదరమురగావి రచి పిన వ గీత రూపకము దీక్షితపాత్రమ గత వల్లి కాలమరికన్న 8-30 ఎ జయలక్ష్మి వీణ 9 ఆ గ్లమున వా 9-15 ఆంగ్లమున వర్స 9-30 మూగి పు

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-30 వి వ్యాసం 8 అంగమున వా

మ 12 30 పి విశ్వనాథరావు వేణువు 1 మహాలాభ రవి శమిళమున 1 30 గీతము జరి (బి) 1-40 హిందీలో వా 1-50 పిలి వ గీతం (బి) 2 10 (బి) వరె 4 (బి) వరె 4-30 పాత్రాత్మ వ గీత (బి)

సా 5 30 ఎస్ కవకం 6 ఆ గ్లమున వా 6 10 సాధిక ప్రవచనము వాతావరణము 6 20 తిరుగోకర ఎస్ రామచంద్రయ్యర్ వీణ 7 లక్ష్మీ కర్ 7-30 తి గమున యువజన గోష్ఠి 7 50 వ దక్షిణోర్ (బి) 8 విజయవాడ వరె 8-30 పాంబాయ్ కె వి నారాయణస్వామి 9 అంగమున వా 9-15 హిందీపాఠము శమిళమున 9-30 (బి) వరె 10-30 మూగి పు

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా 7 15 ఎస్ జి కిటప్ప (బి) 7-30 (ఎ) వరె

మ 12 కార్మికుల కార్యక్రమం 12 30 (ఎ) వరె 1 గీతమాలిక (బి) వాతావరణ ఎ పి కోమల ఎం ఎల్ వసంతకుమారి కాంతిమతి, అమీర్‌ఖాన్ కర్నాటకి 1 30 అంగమున వా 1 40 పిలిం వ గీత (బి) 1 50 తెలుగున వా 2 క్లారినెట్ వింయ విద్వాన్ సుబ్బ 2 15 ఎస్ ఆర్ జానకిరామన్ 4 ఎస్ రాజం

సా 5 30 (ఎ) వరె 6 20 సాయం వ గీతం (బి) 6 30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగున వా 7-15 గ్రామసుల కార్యక్రమం 7 30 జ త్ర వమ్మేళన 7 45 మలయాళమున ప్రసంగం 8 పార్వతి మహదేవన్ 8 30 (ఎ) వరె 9-15 దిబ్బదిబ్బు దీపావళి వ గీత రూపకం 9 30 శ్రీనివాసన్ ఎస్ కోమలకి వయోలిన్ 10 సినిమా పాటలు (బి) 10-30 మూగి పు

హైద్రాబాద్

ఉ 7 తెలుగున వా 7 15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7 30 టి ఎ సుబ్రహ్మణ్యశాస్త్రి 7 50 అందీన మాధ్యమిక 8 ఆ గ్లమున వా 8 15 ఫజలిన్ మామూద్‌బేగ్ 8 35 వ బాదన్ ఆపే

మ 12 30 రికార్డులు 1 మహిళా సమాజం 1-30 ఆంగ్లమునవార్తా 1 40 వేణువు (బి) 1-50 తెలుగున వా

సా 5 30 కన్నడమున కార్యక్రమం 6 ఆ గ్లమున వా 6 10 సాధిక ప్రవచనము 6 20 కాశీనాథ వ గీత 6 35 శ్రీశం ఉత్తరాలకి జవాబులు 6 45 గ్రామసీమ వ్యవసాయగోష్ఠి ప్రయాగ (బి) 7 తెలుగున వా 7 15 గ్రామసుల సహకారికత ప్రవ గ వ దుగ ప్రయత్నాలు రూపకము రచన వి నారాయణమూర్తి విశేషాలు వాతావరణము 8 15 హిందీ కార్యక్రమ 8 30 కాశీనాథ వంగీతం 9 ఆ గమున వా 9 15 హిందీలో వార్తా 9 30 హిందీ ప్రత్యేక కార్యక్రమం 9 45 అవకాశవంద (బి) 10 15 మూగి పు.

విద్యాశాఖ మాజీ కార్యదర్శికి మాఫీ

హైదరాబాగు, అక్టోబరు 23 విద్యామంత్రి మొదలైనవారిపై కాళింరజ్వి తెచ్చిన కోర్టుధిక్కారాపరాధ కేసులో విద్యాశాఖ మాజీ కార్యదర్శి బాకర్ మొహియుద్దీన్‌గారు కోర్టుకు హాజరుకానక్కరలేదనీ, ఆయనపై ఆ అభియోగ మేమీమాత్రం రూపొందబడలేదనీ ఈ కేసును ప్రస్తుతం విచారణ చేస్తున్న హైదరాబాదు హైకోర్టు ఫుల్ బెంచి వారు ఇవాళ ఉత్తరువు చేశారు

బొగ్గలపల్లిలో దొంగసారాబట్టీ

కడప అక్టోబరు 22 బొగ్గలపల్లి గ్రామంలో దొంగసారాబట్టీ పెట్టి సారా కాస్తుండగా జి కేశవులుగాడు అనేవానిని నిన్న యీ పట్టణ ప్రొహిబిషన్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎస్ సుబ్బరామిరెడ్డిగారు పట్టుకొన్నారు బట్టీ సామాను 20 డ్రమ్ముల కాపుసారా స్వాధీనపరుచుకొని అతనిని అరెస్టు చేశారు (స్వ వి)

అక్రమరవాణా ఆహారధాన్యాల స్వాధీనం

కడప అక్టోబరు 22 గత శుక్రవారంవాడు అర్ధరాత్రివేళ బల్లారి-కడపరోడ్డు మీదుగా 52 బస్తాల ధాన్యం 8 బస్తాల రాగులను దొంగ రవాణాచేస్తున్న లారీ నొకదానిని రేషనింగ్ ఆఫీసరు సి రోనిరెడ్డిగారు టి ఎస్ ఓ ఎ టి ఎస్ ఓ ల సహాయంతో అటకాయించారు అంతవరకూ పొంచివున్న యీ అధికారులు లారీని ఆపబోయినప్పటికీ అది ఆగకుండా చొచ్చుకుపోయింది వెంటనే వీరంతా జీపుకారులో ఎక్కి లారీని తరిమారు లారీ మితిలేని వేగంతో పోవారంభించినా జీపుకూడా అంతేవేగంగా తరిమి ఆరోడ్డుమీద 8 వ మైలు రాతి సమీపాన అడ్డుకొట్టింది రేషనింగ్ అధికారులు లారీని, ఆహారధాన్యాలను స్వాధీనంచేసుకొన్నారు

హోసపేట చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభం

హోసపేట, అక్టోబరు 22 నిరుడు నవంబరునుంచి మే వరకు పనిచేసి నిలచిన చక్కెర ఫ్యాక్టరీ యీసారు నేడు ప్రారంభమైంది 1952 మే నెల ఆఖరు వరకు పనిచేయగలదని ఫ్యా

SCISSORS

సిగరెట్లు
మూడుతరాల అభిమానం సంపాదించినవి

లారీ కనుబడుట లేదు

పట్టి యిచ్చినవారికి రు 100/- లు బహుమతి

నంబరులు కలిగిన M D S 1376 నంబరు గల 1948 మాడెల్ షెవర్లెట్ లారీ ఆగు వళ్ళ పెయింటు కలది 30—10—1951 తేది మద్రాసుకు వచ్చి కొత్వాలు బజారులో కొబ్బరికాయలు దింపివది. అప్పటినుండి ఆ లారీ గాని దానిని తోలుకు వచ్చిన డ్రైవరు గాని కనుబడుటలేదు కనక లారీని దాచుగాని తమ సమీపమునగల పోలీసు స్టేషనుకు గాని పట్టి ఇచ్చిన వారికి రు 100/- లు బహుమతి ఇవ్వగలను

కె వి గంగాధర రావు, లారీ యజమాని,
మిటబండి, కృష్ణగిరి (సేలం జిల్లా)

ది భారత లక్ష్మి బ్యాంకు లిమిటెడ్

(స్థాపితం : 1929 —:I:— షెడ్యూల్డు : 1946)

బ్రాంచీలు :

మచిలీపట్టణం, గుడివాడ, నూజివీడు, పర్చూపురం, రాజోలు, గవర్నరుపేట (విజయవాడ) విజయవాడ కాకినాడ (కాకినాడ) కాకినాడ, విశాఖపట్టణం బొబ్బిలి కావలి, గూడూరు, వెంకటగిరి, మరియు, 32/33, లింగి చెట్టి వీధి, మద్రాసు

కీర్తనలు, సూర్టు నోటీసు, కాలు డిపాజిట్లు ఆకర్షణీయమయిన వడ్డీ రేట్లతో అంగీకరింపబడుచున్నవి

అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును

వివరములకు మా బ్రాంచీలకు వ్రాయ ప్రార్థన

మద్రాసు 11-10-51 } భో వెంకటరత్నం, మేనేజింగు డైరెక్టరు

మల్లిక్ కుట్టుడు మెషినులు



చాలకాలము మనుగడ కలుగుతూ సులభముగా పని చేయును

ఇంటికి, దర్జీపనికి, బుటేదారు పనికి అదర్శమైన మెషిన్

మద్రాసు సోల్ ఏజంట్లు:
శ్రీ రాధా ఏజన్సీస్, 77 పాంతి వీధి, వ్యాగరాయనగరు మద్రాసు 17

తయారు చేసినది
కె కె మల్లిక్ అండ్ సన్స్ లిమిటెడ్
కలకత్తా 13

విజయకమర్షియల్ బ్యాంక్ లి.

హెడ్ ఆఫీసు — విజయవాడ

బ్రాంచీలు - విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి ఏలూరు కొవ్వూరు, తణుకు, తెనాలి

సేవింగ్సు డిపాజిట్లు

3 మాసములనుంచి 9 మాసములవరకు వేజన డిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొ॥ వడ్డీ యివ్వబడును రు 10 000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును

మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్

భూమి తనఖాబ్యాంకు డిబెంచర్లు

ప్రభుత్వహామీ ప్రమాణ పెంపకం

శుక్రవారం మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశమైనప్పుడు స్పీకరు శ్రీ కె శివమణ్ముగంపిళ్ళై యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష స్థానాలు కేటాయించినట్లు ప్రకటించారు

కాంగ్రెసు పార్టీనుండి రాజీనామా ఇచ్చి అసెంబ్లీకి స్వతంత్ర సభ్యుడుగా ఎన్నికయిన శ్రీ కె నాగేశ్వరి విశ్వనాథంగారు పరిదైన అదనులో ప్రతిపక్ష బాయకపుడుగా వ్యవహరించుట చాల పంతోషదాయకమని కాంగ్రెస్ సభ్యుడుగావున్న శ్రీ యస్ యస్ వరదాచారిగారన్నారు

తరువాత శ్రీ కె చంద్రమౌళిగారు భూమి తనఖాబ్యాంకువారు జారీ చేయు డిబెంచర్లకు ప్రభుత్వ హామీ ప్రమాణమును రు 700 ల లక్షలకు పెంచుట గూర్చిన తీర్మానమును ప్రతిపాదించి తీర్మాన ఉద్దేశ్యాలను వివరిస్తూ భూమి తనఖా బ్యాంకు ప్రశంసనీయంగా పని చెస్తూవున్న దన్నారు

భూమి తనఖాబ్యాంకు ఏర్పడినప్పటి నుండి రైతులకు తక్కువ వడ్డీ రేటుకు సుమారు కోట్లు ఋణాలుగా ఇచ్చివుందనీ బ్యాంకు రైతులకు చాలా ఎహాయము చేస్తూవుందని మంత్రిగారన్నారు

శ్రీ బి మునుస్వామి పిళ్ళైగారు తీర్మానమును బలపరచారు

శ్రీ యస్ యస్ వరదాచారిగారు తీర్మానంతోపాటు బ్యాంకు బ్యాలెన్సుషీటును సభ్యులకు అందజేసి వుండిన బాగా వుండెదని అన్నారు మామీ ఇచ్చుటకు ఏమీ ఆక్షేపణ లేక పోయినా సభ్యులకు వివరాలు తెలియబర్చుట ధర్మమని అన్నారు

శ్రీ యం ఆర్ అప్పారావుగారు మాట్లాడుతూ భూమి సర్మ్మతులు వగైరా అభివృద్ధులకు తనఖా బ్యాంకులు రైతులకు అప్పులు ఇవ్వాలన్నారు గ్యారంటీ ప్రమాణమును, పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు

మహమ్మద్ ఇబ్రహీం సాహెబ్ తీర్మానాన్ని బలపర్చారు

శ్రీ నిపర్తి వెంకటసుబ్బయ్యగారు తీర్మానమును బలపరుస్తూ రాయలసీమ బ్యాంకు విచారణ సంఘంవారి శిఫార్సులను ఎంతవరకు అమలు జరిగింది తెలియక పోయినా రాయల సీమవారికి సహాయకారిగా వుంటే ఈ ప్రతిపాదన చేస్తున్నందుకు చాల సంతోషమనీ రాయలసీమవారు కృతజ్ఞులుగా వుండగలరనీ, రాయలసీ విచారణ కమిటీ వారిసిఫార్సులను పరిశీలించాలన్నారు

జనాబ్ ఆలీబేగ్ సాహెబ్ తీర్మానమును బలపర్చారు

శ్రీ యల్ యస్ గోపాలస్వామిగారు ఒక్క సారిగా బ్యాంకుడిబెంచర్లకు హామీని 700 లక్షలకు పెంచకూడదన్నారు

శ్రీ కె నాగేశ్వరి విశ్వనాథంగారు మాట్లాడుతూ గ్యారంటీ మొత్తమును పెంచేముందు బ్యాంకు ఆర్థిక పరిస్థితి గూర్చి తెలిపి వుండవలసి వుందన్నారు ఇక ముందైనా ఇటువంటి తీర్మానం ప్రతిపాదించే ముందు ఆర్థిక స్థితి వివరాలను కూడా తెయారు చేయాలని డిపార్టుమెంటుకు వుత్తర్వు ఇవ్వాలన్నారు ఇటువంటి తీర్మానములు ప్రతిపాదించే ముందు గవర్నరు అనుమతి పొందాలని ప్రభుత్వానికి తెలియజేయగలరు ప్రభుత్వం ఇటువంటి తీర్మానాలను ప్రతిపాదించుట సర్వసామాన్యమైంది ఆలీబేగ్ సాహెబ్ బ్యాంకులు అప్పు లిచ్చునప్పుడు డైరెక్టరు పార్టీ బంధు పక్షపాతం చూపిస్తు వున్నారన్నారు ఆయన ఆధారం లేకుండా అన్నారని అనుకోవన్నారు

శ్రీ కె చంద్రమౌళిగారు చర్చకు సమాధానం ఇస్తూ తనఖా బ్యాంకుల ఆర్థిక స్థితిని ప్రభుత్వంవారు పట్టుకుని అందజేసిన నోటులో వుంది సభ్యులు ఇంకా వివరాలు కావలెనంటే ఇచ్చుటకు ఆక్షేపణ ఏమీ లేదు తనఖా బ్యాంకులు పెద్ద లాభాలు చేయటం లేదు శ్రద్ధకరంగా పని చేస్తూ వచ్చాయి తగు హామీలతో మీ అప్పులు ఇస్తూ ఉన్నారు శేషంలో తక్కువ వడ్డీకి రైతులకు అప్పు ఇస్తూ ఉన్న బ్యాంకులు మద్రాసులో నే వున్నాయి ఈతరువాత సహకారంలో నుండంజ వేశింది అన్ని లగు విసువులు పరిశీలించే ప్రభుత్వం గ్యారంటీ ప్రమాణమును పెంచుటకు నిశ్చయించింది బ్యాంకుల ఆర్థిక స్థితి బాగా వుంది రిజర్వుబ్యాంకు కూడా డిబెంచర్లకు తీసుకుందన్నారు

గవర్నరు అనుమతి లేనిదే ఇటువంటి తీర్మానం ప్రతిపాదించుటకు వీలు లేదనీ శ్రీ విశ్వనాథంగారు తెచ్చిన ఆక్షేపణపై స్పీకరు రూలింగ్ ఇస్తూ భూమి తనఖా బ్యాంకుల చట్టంలో నే గ్యారంటీ పెంచే అధికారం శాసన సభలకు ఉన్నందున తీర్మానానికి ముందుగ గవర్నరు అనుమతి తీసికొనవలసిన అవసరం లేదనీ ఆక్షేపణ క్రమంగా లేదన్నారు కోటుకు పెట్టిన తీర్మానమును సభవారు ఆమోదించారు అంతటితో సభ శుక్రవారం ఉదయం వరకు వాయిగా పడింది

టెలిగ్రాఫు తీగెల దొంగ

మద్రాసు అక్టోబరు 24 తిరువతియూరు డిపోలో 660 అడుగుల పొడవున్న రాగి తంతి తీగెలు అపహరించబడిన సందర్భంలో చాకలిపేట సబ్ యిన్‌స్పెక్టరు వేణుగోపాల నాయకర్ అనే వ్యక్తిని నిన్న రాత్రి అరెస్టు చేశారు.

అప్రోప్రయేషన్సుబిల్లుకు అసెంబ్లీ ఆమోదం

సభ్యుల విమర్శలకు న్యాయశాఖా మంత్రి సమాధానం

శుక్రవారం ఉదయం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలైన తరువాత వ్యాయశాఖా మంత్రి శ్రీ మాధవమీనన్ గారు మెడికల్ రిజిస్ట్రేషను బిల్లు సెలెక్టుకమిటీలో సూతి సంగా ఆరోగ్యమంత్రి అయిన శ్రీ కళా వెంకట్రావుగారు సభ్యుడుగా నియమించటానికి సభవారి అనుమతి కోరుతూ ప్రతిపాదన గావించారు

కమ్యూనిసుసభ్యులు మాత్రమే యీ ప్రతిపాదన ను ఎదిరించారు తరువాత సభవారు ప్రతిపాదన ఆమోదం సూచించారు

ఆయవ్యయ సిప్లి మెంటరీ బిల్లు

ఆ పైని మంత్రి మాధవమీనన్ గారు ఆయవ్యయ సప్లిమెంటరీ బిల్లును సభవారి ఆమోదానికై ప్రతిపాదించారు

శ్రీ ఆనంద సంబియార్ గారు బిల్లును ఎదిరిస్తూ ప్రభుత్వం యీ బిల్లుద్వారా ఆమోదంకాంబే డబ్బును స్వేచ్ఛ ఎన్నికల నిరోధానికి వినియోగించకుండా నుండునట్లు జాగ్రత్త వహించాలన్నారు

శ్రీ యం ఏ ముత్తయ్యచెట్టిగారు ఆహారకొరతి తీర్చుటకు ప్రభుత్వం శ్రద్ధగా చర్యలు తీసుకోవాలన్నారు ఎన్నికలలో పోలింగుస్థలాలు మూడు మైళ్ళ దూరం కొలతకు మించకుండా నుండునట్లు జాగ్రత్త వహించాలన్నారు

శ్రీ యం ఏ ముత్తయ్యచెట్టిగారు ఆహారకొరతి తీర్చుటకు ప్రభుత్వం శ్రద్ధగా చర్యలు తీసుకోవాలన్నారు ఎన్నికలలో పోలింగుస్థలాలు మూడు మైళ్ళ దూరం కొలతకు మించకుండా నుండునట్లు ఏర్పాటు చేయాలని కోరారు

శ్రీ వెంకటేశ్వరులుగారు కమ్యూనిస్టుపార్టీ భారతీయ సంస్కృతి నే బలపరుస్తున్నారుగాని విరుద్ధంగా పని చేయడం లేదనియు, యీ సంగతిని ఆరోగ్యమంత్రి ఆరికమంత్రులు ధృవపరుచగల్గుదురని చెప్పారు కమ్యూనిస్టు ఉపద్రవంనుండి గ్రామాన్ని రక్షించుకొంటానికి గ్రామస్థులను ఉపయోగించుచుండడం తగదన్నారు

మంత్రి జవాబు

మంత్రి మాధవమీనన్ గారు విమర్శలకు సమాధాన మొసగుచూ, ఆహారము త్తయ్యచెట్టిగారు ఆహార సమస్యను గూర్చి తెలిపిన అభిప్రాయములను ఆహారమంత్రి వినియున్నారని వారు తగినచర్యలు తీసుకోగలరని అన్నారు ఎన్నికలలో మూడు మైళ్లలోగా పోలింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలనే సలహా గూర్చికూడా తగుచర్య తీసుకోబడునని అన్నారు

ఆ పైని అప్రోప్రియేషను బిల్లును సభవారు ఆమోదం సూచించారు.

తరువాతి సభవారు మద్రాసురాజ్యం లో చేరిన సంస్థానాలకు రాష్ట్రీకాన వాలు వర్తింపచేసే శాసనం సవరణబిల్లును సభవారు శాసనంగా ఆమోదించారు

శ్రీ మాధవమీనన్ గారు అమ్మకాల పన్ను చట్ట నిబంధనలలో సవరణ చేయటానికి తీర్మానం ప్రతిపాదన గావించారు రంగుపనివారికి ముడిసరుకు యిచ్చే ప్రమాణమును 80 నుండి 88%కు పెంచటానికి యీ ప్రతిపాదన ఉద్దేశ్యమన్నారు

శ్రీ వి వెంకటేశ్వరులుగారు తీర్తా సంస్థూర్తి మాట్లాడుతూ గుడ్డ వ్యాపారంమీద అమ్మకాలపన్ను తగ్గించాలని కోరారు

మంత్రిగారు సమాధానంలో శాసన ప్రతిపాదించిన తీర్మానానికి గుడ్డమీద అమ్మకాలపన్నుకు ఏ మాత్రం సంబంధము లేదు గాన అది అప్రస్తుతమన్నారు

సభవారు పై తీర్మానాన్ని ఆమోదించిన మీదట ఫలహారాలకు లేచారు

సప్లమెంటరీ గ్రాంటుల బిల్లుపై కౌన్సిల్ చర్చ

మదరాసు, అక్టోబరు 26 మదరాసు కౌన్సిలు సభ మధ్యాహ్నం ఫలహారానంతరం సమావేశమయినపుడు సభాధ్యక్షుడు మంత్రి మాధవమీనన్ గారు సప్లిమెంటరీ గ్రాంటులు మూడవ బిల్లును సభవారి ఆలోచనకై ప్రతిపాదించారు

శ్రీ టి యం ఇబ్రహీంగారు బిల్లును ఎదిరిస్తూ రాజ్యాంగచట్టం అనుసరించి కొత్త పర్యవసులకు మొదట ధనమును హెచ్చించి అట్టి ఖర్చుకు శాసనసభ ఆమోదం పొందటానికి ప్రభుత్వం తలపెట్ట బిల్లేదని మొదట శాసన సభ ఆమోదంపొందే డబ్బును వ్యయపరుచదవచ్చునని యున్నదన్నారు ఈ బిల్లు రాజ్యాంగ చట్టం నిబంధనలను వ్యతిరేకించుచున్నది గనుక తాను దానిని ఎదిరిస్తున్నానని చెప్పారు శ్రీ ఆర్ సూర్యనారాయణరావుగారు మాట్లాడుతూ ఏ కార్యమునకైన కౌన్సిలనిధనమును ముందుగా శాసన సభ అనుమతి పొందిగాని ఖర్చు చేయడం తగదన్నారు ఆ విధంగా అనుమతి పొందిన మొత్తంలో ఒక వేళ కొంతభాగం వ్యయం కాక మిగిలిపోయినట్లయితే అట్టి దానిని యితర కార్యములకు సభవారి అనుమతి పొందకుండా ఉపయోగించటానికి ఏమాత్రం ప్రభుత్వానికి అధికారం లేదన్నారు

మంత్రి సమాధానం

మంత్రి మాధవమీనన్ గారు విమర్శలకు సమాధానములో యిల్లా చెప్పారు పరిపాలనా వ్యవహారములందు కొన్ని సమయములలో ప్రభుత్వానికి అవశ్యకమని తోచే బడ్జెటులో లేని కొన్ని పనులకు డబ్బు వ్యయపరచవలసిన అవసరము తోచ్చుడవచ్చునని అట్టి పనులకు డబ్బును వెచ్చించి తరువాత శాసనసభ అనుమతిపొందటానికి రాజ్యాంగంలో అవకాశంలేకపోలేదన్నారు అనుమతి పొందక చేసే వ్యయాలకు ఆమోదం పొందటానికే యిపుడు సప్లిమెంటరీ బిల్లు తేబడియున్నదని చెప్పారు

ఆ పైని సభవారు బిలును శాసనంగా ఆమోదించారు

రాష్ట్రంలో చేర్చుకొన్న సంస్థానములకు వర్తింపచేసిన చట్టముతోపాటు పదరు చట్టంక్రింద చేయబడిన నిబంధనలకూడా వర్తించుటకు వీలుగా న్యాయమంత్రి ప్రతిపాదించిన బిల్లును సభవారు శాసనంగా ఆమోదించారు

అంతటితో సభ కౌలనిర్ణయంలేక వాయిదా వేయబడింది

మాజీ సైనికులకు భూ ప్రదానం

దరఖాస్తులకు గడువు హెచ్చిస్తూ ప్రభుత్వ ప్రకటన

మదరాసు, అక్టోబరు 25: వ్యవసాయ భూములను కాళ్ళితంగా దక్కలు చేయుటను నిషేధిస్తూ 1948 లో పెట్టిన ఆంక్షను రద్దు చేసినట్లు ప్రభుత్వంవారు 1949 జూన్ 9 ప్రకటించి రాజకీయ బాధితులకు మాజీ సైనికులకు, భూమి లేని బీదవారికి 7 (హరిజనులను కూడా చేర్చి) ప్రభుత్వంవారి భూమి దక్కుల విధానమును స్పష్టం చేసియున్నారు రాజకీయ బాధితులకు భూ ప్రధాన కార్యక్రమం త్వరలో పూర్తి కాబోతోంది ఇతరులకు భూములు ఇచ్చే పనిని కూడా త్వరగా ముగించి దక్కలచి మాజీ సైనికులు భూమిలేని బీదవారి (హరిజనులు కూడా) నుండి దరఖాస్తులు స్వీకరించుటకు గడువు నిర్ణయించాలని ప్రభుత్వం వారు నిశ్చయించి పైన ఉదహరించిన తరగతులకు చెందినవారు దరఖాస్తు చెసుకొనుటకు 1952 జూలై 1 తేదీ ఆఖరు తేదీగ నిర్ణయించారు. ఆ తేదీదాటి వచ్చే దరఖాస్తులు పరిశీలించ బడనే కూడా తెలియజేస్తు ప్రభుత్వంవారు వేడొక ప్రకటన చేశారు

శిస్తుతగ్గింపు బిల్లుకు కవున్సిల్ అమోదం

మదరాసు, అక్టోబరు 26 నేడు లెజిస్లేటివు కవున్సిల్లో ప్రశ్నోత్తరాలు కొనగానే రెవిన్యూమంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు ఇటవల అసెంబ్లీ ఆమోదించిన ఎస్టేటు (శిస్తు తగ్గింపు) సవరణ చట్టమును పరిశీలనలోకి తీసుకొనవలసిందిగా ప్రతిపాదించి ఎందుకు సవరణచేయవలసి వచ్చిందో చెప్పారు

శ్రీ ఆర్ సూర్యనారాయణ రావుగారు ఈ సవరణవల్ల రైతులకు చాల లాభం చేకూరుతుందన్నారు

శ్రీ జయరామరెడ్డి (రాయదుర్గం) కూటలాడుతూ ధాన్యపుశిస్తు చెల్లించే రైతులువంతోపిస్తారన్నారు తరువాతి సభవారు ఎక్కువచర్చ లేకుండా బిల్లును ఆమోదించారు

అంతటితో అధ్యక్షుడు సభను మధ్యాహ్నం 3-0 ల వరకు వాయిదా వేశారు

కవున్సిల్—ప్రశ్నోత్తరాలు

డిటిన్యూల వివరాలు

మదరాసు, అక్టోబరు 26: న్యాయమంత్రి శ్రీ కె మాధవమీనను నేడు కవున్సిల్లో నిరోధక నిర్బంధ చటం క్రింద ఇంకా 127 మంది నిర్బంధంలో వున్నారని తెలియజేశారు

శ్రీ ఆర్ సూర్యనారాయణ రావుగారి ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రభుత్వం తాసంతిటతాను 240 కేసులను సలహాసంఘం 849 కేసులను పునఃపరిశీలన చేశారని ప్రభుత్వం శిఫార్సుమీద 109 మంది హేబియస్ కార్పస్ పిటిషన్ అధికరణంగా 30 మంది విడుదలయ్యారని చెప్పారు

సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఒకరు విడుదలయ్యారు 27 ఏళ్లలోపు వయస్సు వారెవరూ నిర్బంధంలో లేరు. మైనర్లను సర్టిఫైడ్ స్కూళ్లలో గాని బోర్స్టల్ స్కూళ్లలో గాని నిర్బంధించుట గూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తూ వున్నారని కూడా మంత్రిగారన్నారు

సెకండరీ గ్రేడు టీచర్ల జీతాలు

మదరాసు, అక్టోబరు 26 హైస్కూలు మిడిల్, ఎలిమెంటరీ స్కూళ్లలో పనిచేసే సెకండరీ గ్రేడు టీచర్ల జీతాలు పెంచే విషయం యోచనలో వుందనీ విద్యామంత్రి నేడు కవున్సిల్లో శ్రీ ఆర్ సూర్యనారాయణగారికి తెలియజేశారు

ఆహార పరిశోధన కేంద్రం

మదరాసు అక్టోబరు 26 ఆహార పరిశోధన కేంద్రమును మదరాసు నగరంలో ఏర్పాటు చేయుటకు సర్వసౌకర్యాలు చేస్తామని చెప్పి కేంద్రమును మదరాసులో నే వుంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని ఆరోగ్యమంత్రి నేడు కవున్సిల్లో చెప్పారు

కేంద్రమును కోయంబత్తూరులో గాని మదరాసులో గాని వుంచుటకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించగల దని ఆశిస్తూ వున్నామన్నారు

రైతువారీ అదనపు శిస్తు విధింపుబిల్లు

మదరాసు, అక్టోబరు 26: మదరాసు రైతువారీ అదనపు శిస్తు విధింపు బిల్లు గూర్చి అభిప్రాయం తెలియజేయగోరు వ్యక్తులు సంస్థలు విజ్ఞప్తులను 1951 డిసెంబరు 1 లోగా శాసనసభా కార్యదర్శికి పంపవచ్చునని అసెంబ్లీ కార్యాలయం నేడొక ప్రకటన చేసింది

ఏలూరులో ఆదాయపు పన్ను కట్టని గుప్తధనం

19 లక్షల రూ స్వచ్ఛందంగా బయట పెట్టబడిందట

ఏలూరు, అక్టోబరు 24 ఏలూరు ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసర్ జనాబ్ ఏం కబీర్ సాహెబ్‌గారి మధ్య స్థానికంగా ఉన్న ఆడిటరు ఇన్‌కమ్‌టాక్సు ప్రాక్టీషనర్లను ఆదాయపు పన్ను విధింపబడే వారిని సమావేశపరచి ఇంతవరకూ అధికారులకు తెలియపరచకుండా దాచిన ఆదాయాన్ని గురించి స్వచ్ఛందంగా తెలియపరచడంలో గలలాభాలను వివరించి చెప్పారు దాని ఫలితంగా 184 మంది వ్యక్తులు సుమారు 19 లక్షల రూపాయల్ని ఆదాయాన్ని గురించిన వివరాలు వల్లడించారని యిందు వల్ల ప్రభుత్వానికి 2 లక్షల ఆదాయపు పన్ను వసూలు కాగలదని తెలుస్తోంది స్వవి

మైసూరు స్వర్ణ సంపద

గనులను జాతీయంచేయడానికి ఇంకా సమయం రాలేదు

బెంగుళూరు, అక్టోబరు 25 సంస్థానంలోని బంగారుగనుల పరిశ్రమను జాతీయంచేసే విషయం విచారించేందుకు సమయం ఇంకా పరిపక్వానికి రాలేదనీ మైసూరు ఆర్థిక పారిశ్రామిక మంత్రి హెచ్ సీ దాసప్పగారు ఇవాళ సంస్థాన శాసనసభలో సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, తెలియజేశారు

ప్రభుత్వంవారూ, గనుల కంపెనీ ఇటవల కుదుర్చుకొన్న ఒడంబడికలోని ప్రజాహిత అంశములకు వచ్చి యింకా అట్టే కాలంకాలేదనీ, కంపెనీవారితో చేసుకొన్న కాంట్రాక్టు 1970 వాటికిగాని ముగియదనీ ఆయన చెప్పారు

గుంటూరు పురపాలక సంఘ ఉపఎన్నిక

గుంటూరు, అక్టోబరు 22: ఈ పట్టణంలో 11వ వార్డులో పురపాలక సంఘ ఉప ఎన్నిక నవంబరు 9వ జరుగుతుంది జనరల్ సీటుకు మూపల సుబ్బయ్య కట్టా వరసింహంగార్లు, రిజర్వు స్థానానికి నందనం ఓ ఫ్రాన్సిస్ గార్లు పోటీ చేస్తున్నారు. (స్వ వి)

గంజాం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని రాజీనామా

బరంపురం, అక్టోబరు 22 గంజాం జిల్లా కాంగ్రెసుఅధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానానికి గాను కొందరు సభ్యులు నోటీసు యిచ్చివున్నట్లు, యిది ఎదుర్కొనటం ఇష్టంలేక జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు కామేశ్ ప్రసాదకర్మ గారు తమ పదవికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది ప్రత్యేక సమావేశం యింకా జరుగలేదు (స్వ వి)

దక్షిణప్రాంత వెనుకబడిన జాతుల మహాసభ

మద్రాసురాష్ట్ర దక్షిణ ప్రాంత వెనుకబడిన జాతుల మహాసభ నవంబర్ 4 వ తేదీన మధురలో మీనాక్షి దేవాలయ సమీపంలో జరుగును

ఆంధ్రదేశ ఇన్సూరెన్సు ఏజెంట్ల సభ

ఆంధ్రదేశ ఇన్సూరెన్సు ఏజెంట్ల ఆధ్వర్యంలో వార్షికసభ నవంబర్ 4 వ తేదీన కెడుకుపాడ వెంకటనరసింహం పంతులుగారి అధ్యక్షతన విజయవాడలో దివ్యజ్ఞాన మందిరమందు జరుగును

పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్ర వైద్యమండలి వార్షిక సభ్య సమావేశం మార్టేరు హైస్కూలులో యీ 28 వ జరుగుతుంది

అంగ్ల రైతుకూలీ ప్రజాపార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశం యీ 28 వ ఉ 9 గం కు విజయవాడ ఏలూరు రోడ్డులోని పార్టీ ఆఫీసులో జరుగుతుంది పార్టీ అభ్యర్థుల జాబితాలను తయారుచేస్తారు

కొవ్వూరు పోలవం తాలూకాల చర్మకారసంఘ వార్షికసభ సమావేశము శ్రీ పెండ్యాల రంగారావుగారి అధ్యక్షతన నవంబరు 1 వ తారీఖున దొమ్మేరు గ్రామములో జరుగును

స్వస్తిశ్రీ ఖరనామసంవత్సర కార్తీక శుద్ధ దశమి 8-11 51 గురువారం మొదలు పూర్ణిమ 18-11-51 మంగళవారం వరకు శ్రీ పాండురంగస్వామివారి బ్రహ్మోత్సవములు కీరపండీకి క్షేత్రము (చిలకలపూడి)న మిగుల వైభవముగా జరుగును

భీమవరం తాలూకా కాంగ్రెసు కార్యాలయము గ్రామోద్యోగుల భవనమునుంచి, కోపల్లె వారి సత్రమునకు మార్చబడినది

తెలుగు ఉపన్యాసం

అక్టోబరు 28 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు జార్జిటవున్ గోవిందప్పనాయక్ వీధి 224 నంబరు ఇంట్లో (కలవలకున్న సెటిలారిటీస్) విద్వాన్ కందూరి రామానుజాచార్యులు స్వామివారు 'ఆహారం' అనే విషయంమీద తెలుగులో ఉపన్యసిస్తారు

రెడ్డిరామన్నవీధి 80 వ నంబరు ఇంటిలో మల్లాది వీరరాఘవసోమయాజులుగారి గీతోపన్యాసం 29 వ తేదీ వరకూ ప్రతిరోజూ రాత్రి 7½ గంటలకు జరుగుతాయి.

తెలుగు ఫిలిం రికార్డులు!

ప్రకాష్ ప్రొడక్షన్సు వారి
"దీక్ష" పాటలు

(సంగీతం పెండ్యాల)

N 28797
శ్రీమతి పరలక్ష్మి & పార్టీ
పసిడి పంటకు
శ్రీ యం యార్ రామారావు
పోరా బాబూ పో

N 28798
శ్రీమతి పరలక్ష్మి & పార్టీ
అమ్మగారి యిల్లు
చల్లని తల్లి

N 28799
పిల్లలు కోరస్
యిదిగో మీ పప్పులుడికపండీ
శ్రీ యం వేణు
ఏమూ తుందో

N 28800
శ్రీ కె ప్రసాదరావు
తీయని కథ
శ్రీమతి పి జి కృష్ణవేణి (జిక్కి) & శ్రీ పి యస్ రావు
ఏమంటా ఏమంటా

N 28821
శ్రీ యం భూమిత్రి & శ్రీమతి ఏ పి కోమల
ఏమి మొగాళ్లు
శ్రీ యం వేణు
మనుష్యులంతే పిల్లేవా

శ్రీ వరుణా పిలిమ్సు
"మంజరి" పాటలు

శ్రీమతి పై దుర్గాణి & శ్రీ కె మల్లిక్
N 28795 { పి యుతరాజా
శ్రీమతి పై దుర్గాణి
రాయి కాయి

శ్రీమతి జి పరలక్ష్మి
N 28796 { ఎరిపాలయమాం
లోకమె

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

ఏ ఇల్లు గూడ
నీటి సప్లయి
లేకు డవూర్తికానేరదు



ఒక మైయర్సు
ఎలెక్ట్రిక్ పంపు
బావిలోనుండి పరా
పరి కొట్టయిబద్దకు ఎడ
తెగకుండా నీటి సప్లయిని
గ్యారంటీ చేయును ఇంటి
పైభాగమున నీళ్లతొట్టి అవసరం
లేదు కాలాలం పమ్మకంగా పని
చేయటానికి ఒక మైయర్సు పంపు
అమర్చుకోండి విడిభాగములు
ఎప్పుడు స్టాకులో వుండును



MYERS
AUTOMATIC
ELECTRIC
PUMPS

సోల్ ఏజెంట్లు:
వాటర్ సప్లయి స్పెషలిస్టు లిమిటెడ్,
23/24 సెకండ్‌లైన్ బీచి, మద్రాసు.

మద్రాసు పోర్టు ట్రస్టు

నోటీసు

హార్బరు ఆఫీసు వద్దనున్న, (2) సౌత్ ఛ్వదద్ద ప్యాసెంజరు స్టేషనుదగ్గరనున్న, రిఫ్రషుమెంటు స్టాల్సు అద్దెకు తీసుకొనుటకు వీలు వేసిన టెండర్లు దిగువ పంతకంచారుచే 1951-వ సం॥ నవంబరు 5-వ తేదీ మధ్యాహ్నము 12 గంటలవరకు అంగీకరింపబడును ఒక్కొక స్టాలుకు టెండర్లు విడివిడిగా పంపవలెను టెండరు మరతులు దరఖాస్తు మీద స్వయముగా ట్రస్టు ట్రాఫిక్ మేనేజరు నుండి పొందవచ్చును

జి వెంకటేశ్వర అయ్యర్,
ఛేర్మన్, మద్రాసు పోర్టు ట్రస్టు,
28-10-51 మద్రాసు

ప్రకటన

లేటు నా తండ్రిగారైన వీర్ని

చిన అప్పలస్వామిగారికి పిఠాపురం పట్ట డి॥ కొత్తయిసుకపల్లి గ్రామములో పొలంకు రు 600/- లు శిస్తు వచ్చేయా 7 85 ట్లు పల్లపు భూమి యను, పిఠాపురములో డాబా యింటిలో సగభాగమున్ను వున్నవి దరిమిలాను నా మూడుటు తిల్లి, వీర్ని కొంతమ్మ పదరు ఆస్తిని పాడుచేయుం దుచుద్దేశముతో వున్నట్లు తెలియు వచ్చినది నా తండ్రికి సంతానాలు లేరు ఈ ఆస్తి నా మైనరు సంతానాలు యిద్దరికి చెందెడిది గనుక, యిందుపై క్రయములు వగైరా లావాదేవీలు కొంతమ్మ జరిపేయెడల చెల్లనేరదని యిందుమూలముగా తెలియచేయడమయినది

(కూతురు) చల్లా ప్రకాశమ్మ,
జట్లపాలెం, (పశ్చిమ గోదావరి జిల్లా)

దక్షిణ రైల్వే

నార్త్ కెన్సు లైనుమీద తుంగభద్రా స్టేషన్, మూర్కారి మధ్య 384/8-9 మైలువద్ద తలపెట్టిన 1 X 40 అడుగుల గర్డర్ బ్రిడ్జి పి డబ్ల్యు డి కి, సత్తి డిస్ట్రిక్టులో, రాజోలి బండ్ రోడ్, 384/14-15 మైలువద్ద కెనాల్ క్రాసింగ్ నిర్వహించుటకు టెండర్లు.

పైదానికి వీలు కలిగిన టెండర్లు మద్రాసు 8, సదరన్ రైల్వే, రీజియనల్ యింజనీరుగారిచే వారి ఆఫీసు నందు 1951 వ

ONCE AGAIN AT LESS THAN Half Price.
FOR 15 DAYS ONLY.
WRISTWATCHES MADE IN FAMOUS SWISS FACTORIES EACH GTD 5 YRS

GERMAN POCKET WATCH... 26/- 11/-
" SUPERIOR QUALITY 28/- 13/-
ENGLISH ALARM TIME PIECE 16/- 10/-

No.535 SIZE 2
5 JEWELS ROLLED GOLD 36/- 34/-
16 JEWELS " GOLD 96/- 45/-
15 " R.GOLD 20 MICRONS 80/- 48/-

NO-536 SIZE NO 1
13 SIZE CHROME CASE 26/- 18/-
5 JEWELS CHROME " 54/- 28/-
16 JEWELS ROLLED GOLD 98/- 48/-
16 J. " " 20 MICRONS 80/- 52/-

NO.537 MIRAS SHAPE SIZE 8
5 JEWELS CHROME CASE 46/- 22/-
5 " ROLLED GOLD " 52/- 25/-
POSTAGE FREE ON ORDER FOR 2
H. DAVID & CO.
POST BOX NO 11424 (CALCUTTA)

మాడరన్ థియేటర్స్‌వారి
సిద్ధాధికారి
ఆంధ్ర నిజాంలలో
ప్రదర్శింప బడుచున్నది
పూర్ణరీలీస్

సర్వోదయ సంతోషాలు
M.S.M

ఎకో చాలా మంచిరేడియో
నేషనల్ ఎకో
డ్రై బ్యాటరీ రేడియో

కాసబిన్
ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇది జలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కుబాయిదగ్గు, పుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స
బెంగాల్ కెమికల్
కలకత్తా-బొంబాయి-కాన్పూర్
ఏజంట్లు: ఎస్. దేశాయ్ కాండక్ అండ్ కో,
41, బందర్ వీధి, మద్రాసు

తెల్లగా ఉతకబడినవి...

బాదకుండగనే బట్టలను తెల్లగాను ప్రకాశవంతముగాను ఉతుకును!
S.147 X39 TL

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St, Madras.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

కార్యవర్గ సలహాసంఘ సభ్యుల నియామకం

మద్రాసు, అక్టోబరు 22 ఆంధ్ర నాటక కళాపరిషత్తు అధ్యక్షుడు, శ్రీ రంగయ్యప్పారావుగారు పరిషత్కార్యవర్గం సలహాసంఘ సభ్యులుగా ఈ క్రిందివారిని నియమించారు

రాజా వేంకట్రాయుయ్య వర్మ పసేని వేంకట్రావు (ఉపాధ్యక్షులు) త్రిపురనేని శివప్రసాదరావు (కోశాధిపతి) కుసల సూర్యచంద్రరావు (ప్రధాన కార్యదర్శి) పి వి సుబ్బారావు, పి వి వరసరాజు, రావూరు వేంకట సత్యనారాయణరావు, వేమూరి ఆంజనేయశర్మ, దుక్కిపాటి మధుసూదనరావు, యర్రోజు మూడవాచార్యులు, మూడపెద్ది వేంకట్రామయ్య, స్థానం నరసింహారావు, వాడి గోవిందరాజులు బంగారు వేంకటేశ్వరరావు, సింగరి నారాయణరావు, బి వరరాజు సుబ్బారావు, కొండముది గోపాలరాయశర్మ, డా॥ గోవిందరాజుల సుబ్బారావు, ఎస్ ప్రకాశరావు, ఆచార్య ఆత్రేయ, ఎస్ రాజగోపాల్ శెట్టి, పోలవరపు సూర్యప్రకాశరావు, పప్పుమూడి సీతారామరావు, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి వై వి అళ్వార్ నారాయణయ్య, శ్రీమతి పూర్ణిమ, కోటగిరి పార్థసారథిరావు మూలె సుబ్బారావు డా॥ జి రాజారావు, పి రామచంద్ర కౌశిక, కోడూరు అప్పయ్య, కొరటాల సూర్యప్రకాశరావు, పినిశెట్టి శ్రీ రామమూర్తి, ఆర్ వి రామలింగారెడ్డి, కొడ్డం హనుమంతరావు, కోట్లపల్లి సుబ్బారావు గార్లు

సలహాసంఘం: మాన్య శ్రీ తెనాలి గోపాలరెడ్డి, మాన్య శ్రీ జస్టిస్ వి వి రాజమన్నారు, మాన్య శ్రీ బేబుగోపాల స్వామి, కార్ల వేంకటేశ్వరరావు, శివపంక కంఠప్రసాద్ నీలంరాజు శేషయ్య వి ఎస్ రెడ్డి, జి బల రామయ్య, వి నాగయ్య, కొప్పరపు సుబ్బారావు, అబ్బూరి రామకృష్ణరావు, వి వి వరసింహారావు, సూర్యవరపు ప్రకాశరెడ్డి, పి హెచ్ వి నారాయణరావు, తెనాలి రామచంద్రారెడ్డి, కోట రామబ్రహ్మాచారి, డి వి సుబ్బారావు ఎస్ జగన్నాథాచార్యులు, తోలేటి వేంకటరెడ్డి, పి ఎస్ ఆర్ ఆంజనేయులు, ముద్దుకృష్ణ, డా॥ జి వి. సీతాపతి, శ్రీ మతులు రాజేశ్వరి పి కళ్యాణి, పి భానుమతి, డా॥ పి ఎస్ రాజు, పి జయరాంనాయుడు, దేవులపల్లి రామానుజరావు, కల్లూరుపల్లి వేంకటేశ్వరరావు, మలాది సత్యనారాయణ బింజమూరి శివరావు రావు, ఎల్ వి ప్రసాద్, త్రిపురనేని గోపీచంద్, కాండవకృష్ణ, దేవులపలి కృష్ణశాస్త్రి, కోట రామబ్రహ్మం కళాధర సత్యనారాయణ రావు, తాళ్లూరు సుబ్బారావుగార్లు

'సర్వోదయా వారి' మానవతిలో నారాయణరావు జి వరలక్ష్మి

రష్యా జాతీయ జీవనంలో సినిమాకు ఉన్న ప్రముఖస్థానం

కె. సుబ్రహ్మణ్యం ప్రభృతుల వివరణ

మద్రాసు, అక్టోబరు 27: సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై రష్యా వెళ్ళి అక్కడ ఒక నెల రోజులపాటు పర్యటనచేసి యిటీవలే తిరిగి వచ్చిన శ్రీ ఎస్ ఎస్ కృష్ణన్, టి ఎ మధురం, కె సుబ్రహ్మణ్యంగార్ల గౌరవార్థం దక్షిణ భారతి చలనచిత్ర వాణిజ్య మండలివారు నిన్న సాయంకాలం ఉడ్‌లాండ్ హోటలులో అల్పాహార విందు ఏర్పాటు చేశారు. నగరంలోని పలువురు ప్రముఖులు వచ్చారు. మండలి అధ్యక్షులైన ఎ రామయ్యగారు స్వాగత మిచ్చిన అనంతరం, కె సుబ్రహ్మణ్యంగారు ప్రసంగిస్తూ, యుద్ధంలో తగిలిన దెబ్బలను మాన్పుకొంటూ రష్యా పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమైయున్నదన్నారు రష్యా ప్రజలు భారతదేశంపట్ల ఎంతో శ్రద్ధ కనబరిచారని అన్నారు రష్యాలో అలిత కళల అభివృద్ధికి ఎంతో ప్రాముఖ్య మివ్వబడుతున్నదని అక్కడి జాతీయ జీవితంలో సినిమా నిర్వహిస్తున్న పాత్ర అమోఘమైనదనీ అన్నారు. ఆ దేశంలో 50 వేల సినిమా థియేటర్లున్నాయనీ, ఇవిగాక, వివిధ సంస్థల చేతిమీద క్లబ్బుల చేతనూ నడుపబడే 49 వేల యితర థియేటర్లుకూడ ఉన్నాయనీ చెప్పారు ఎస్ ఎస్ కృష్ణన్ గారు ప్రసంగిస్తూ, రష్యా ప్రజలు సినిమాకంటే నాటకానికే ఎక్కువ ప్రాధాన్య మిస్తున్నారని అన్నారు తమ దేశభాషాగ్రాన్థికి రష్యా స్త్రీలు నిర్వహించిన పాత్ర ప్రశంసార్హమన్నారు సుందరంగారి వందనము లతో కార్యక్రమం ముగిసింది

'ఇనపతెర మాట అబద్ధమని ఎస్ ఎస్ కృష్ణన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 23: సోవియట్ రష్యాలో 'ఇనప తెర' అనేదేలేదనీ, ఆ దేశాన్ని చూడవచ్చే ప్రేక్షకుల మీద ఎటువంటి నిర్బంధాలూ లేవనీ ఇటీవల అక్కడ పర్యటన జరిపివచ్చిన భారతీయ సినిమా ప్రతినిధి వర్గంవారు తెలియ జేస్తున్నారు డా॥ శాత్యిసోప్యబటులు కృష్ణన్ మధురంగార్లు, కె సుబ్రహ్మణ్యంగారు ఇందులో సభ్యులు

పాఠకులకు

రేపు ప్రత్యేక 'దీపావళి' సంచికను ప్రచురింప నుండుటచే పారస్వతానుబంధం పేటి పత్రికలో ప్రచురించుటలేదు పారస్వతానుబంధంతో పాటు ఇతర వ్యాసాలు, ప్రత్యేక కథలు దీపావళి విశేషాలకు సంబంధించిన ప్రత్యేక సంచికలో వెలువడుతుంది సినిమా వారఫలాలుమాత్రం పేటి పత్రికలో నే ప్రచురిస్తున్నాము

సంపాదకుడు

సినిమా

రాజపుత్రి	'హిందుస్థాన్ హమారా' (హిందీ)	
అశోక్	'రాజధాని'	"
పెరెట్టు	'పసం'	"
ప్లాన్	'సులహార్'	"
పయాని	'బాబుల్'	"
చిత్రా	'శోకా'	"
పొరగన్ మహారాణి	'అణ్ణి'	(తమిళం)
శ్రీ కృష్ణ కానిసో	'కాంచన్'	"
పొగర్ బ్రాన్జ్	'డిస్టర్'	"
బెల్లింగన్ ప్రభాత్	'సంహారం'	"
సరస్వతి	'తిరునీలకంఠర్'	"
కపాలి	'మోహనసుందరం'	"
బ్రాడ్	'లైఫ్'	"
పక్	'మర్మయోగి'	"

Minerva: The Loves of Carmen
Midland Captain Horatio Hornwbloer
New Globe Alibaba and the 40 Thives
New Elphinstone The iro quois Trail
Roxy Fury of the Congo

రిజోవాలా

డెయరా పిక్చర్సువారు నిర్మిస్తున్న హాస్యచిత్రం 'రిజోవాలా' దాదాపు పాల్లపడంతో పూర్తిఅయింది నిర్మాత శ్రీ కె రామచంద్రరావు దర్శకుడు శ్రీ కె యస్ ఆర్ ప్రసాదుగారు శ్రీ వైకుంఠ రామశర్మ సంగీత దర్శకుడు శ్రీ అళ్ళవ్రామ రచన పాటలు శ్రీ 'ఆరుద్ర' నృత్యం శ్రీ పంపటి చిన్నసత్యం కళ శ్రీ కె హెచ్ ప్రసాద్ కెమరా శ్రీ బోర్లా సుబ్బారావు శ్రీ మజిలియొక్క హాస్యపాత్రలు నిర్మాణ మవుతున్నవి ఈ చిత్రంలో కె యస్ ఆర్ రామచంద్ర కాళ్యప శేషగిరిరావు, కె హెచ్ కుటుంబరావు మాస్టరు శేషాద్రి రాధాకృష్ణమూర్తి పెరుమాళ్లు, చంద్రకుమారి వసంత, జేబీ మల్లిక జేబీ సుమిత్ర ధూళిపాళ మున్నగువారు నటిస్తున్నారు చిత్రి నిర్మాణం ఖర్చులు అధికంగా పెరిగిన యీ రోజుల్లో క్రొత్త నటీనటులతో కె ఎస్ ఆర్ గారు అభ్యుదయకరమైన హాస్యచిత్రమును నిర్మిస్తున్నందుకు వారెంతయు అభినందనీయులు ఈ ప్రయత్నమును ఆమోదించి ఆదరణలో పెడుతున్న నిర్మాత శ్రీ రామచంద్రరావుగారు మిక్కిలి ప్రశంసనీయులు

దేవదాసు

వినోదా పిక్చర్సువారి ద్వితీయ చిత్రం 'దేవదాసు' తృతీయ చిత్రం 'బాలవ్యాసమన్మథ' లకు మొన్న బుధవారంనాడు రేవతీ స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది చలనచిత్ర పరిశ్రమలోని ముఖ్యులే కాక మంది వచ్చారు దేవదాసు చిత్రం తెలుగు తమిళ భాషలలో తీయబడుతుంది దీనికి శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకులు బాలవ్యాసమన్మథ కథ తెలుగుల తీయబడుతుంది దీనికి శ్రీ సముద్రాల దర్శకులు ప్రారంభోత్సవానంతరం వినోదావారి తమ కార్యాలయంలో ఆహ్వానితులకు విందొసంగారు

హిందుస్థాన్ హమారా

మినోమసాని పుస్తకం 'అవర్ ఇండియా' ఆధారంగా పాల్ జిల్స్ నిర్మించిన హిందీ చిత్రం 'హిందుస్థాన్ హమారా' మొన్న శుక్రవారంనాడు మద్రాసు రాజకుమారీ టాకీసులో ప్రదర్శింపబడుతున్నది విద్యా విషయక ప్రాధాన్యంగల యీ చిత్రంలో పృథ్వీరాజ్, ప్రేమ్‌నాథ్, నళినీజయవంత్, దురాఖోట్, దేవ్ ఆనంద్, కె ఎన్ సింగ్, సురేంద్ర, వాస్తీ, జేవిడ్, కైలాశ్, రామ్‌గోపాల్, షీలానాయర్, యశోధరా కట్జూ మున్నగు ప్రసిద్ధ నటీనటులు పాల్గొన్నారు సంగీత దర్శకుడు వసంత దేశాయ్ మొహంజదారో కాలంనాటి నుండి ఆధునికయుగంవరకు భారతదేశ చరిత్రంలోని ముఖ్యఘట్టాలు చిత్రించబడినవి అందరు ముఖ్యంగా విద్యార్థులు చూడవలసిన చిత్రం

'ఆహుతి'

ఇటీవల మద్రాసులో జాతీయ నాటకమండలివారిచే సౌందర్య మహలులో లక్ష్మీకాంతకవిగారి అధ్వర్యమున "ఆహుతి" అను తెలుగు సాంఘిక నాటకము ప్రదర్శింపబడినది అంతగొండి, విరంతరశీలవాదియైన అన్న మధుసూదనుడు మంచిమార్గానికి తీసుకొనరావాని తన ప్రాణాన్ని సైతం సమర్పించిన తమ్ముని కథ ఇది తమ్ముడు రమేశుగా బటించిన కాటూరు శాస్త్రి, అన్నగా నటించిన పంతులు, దాసుగా నటించిన గోపాల్, కాంతగా నటించిన కపూరి కాల ప్రశంసనీయంగా తమతమ పాత్రలను నిర్వహించి, ప్రేక్షకులను ఆకర్షింపజేశారు.

ఆంధ్రరాష్ట్ర యాదవ మహాసభ

తి 11—11—51 న విజయవాడ గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో అఖిలభారతీ యాదవ సంఘాధ్యక్షులైన శ్రీ యస్ సి ఘోష్, యం ఏ బి యల్ (కలకత్తా) గారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర యాదవమహాసభజరుగును గావ యాదవ బోదకులందరు సభలో పాల్గొని విజయవంతము చేయగోరుచున్నాము

కూరా రామస్వామి — శ్రీ వేణుగోపాల్
ఆహ్వానసంఘ అధ్యక్షుడు, — ఆర్గనైజరు
కృష్ణా యాదవ యువజనసంఘము, విజయవాడ

పౌరాణిక గాథ
శాశ్వతమైన ఇతిహాసము

జే కే ఫిల్మ్సువారి
'దశావతార్'
డైరెక్టర్ జయంత్ దేశాయి
యుగయుగాల సంప్రదాయము మీ కళ్లయెదుట పెట్టుతున్నారు
నటించినది: నిరీప రాయ్, త్రిలోక్ కపూర్
నిరంజన శర్మ జీవితి బాసుం

26-10-51 నుండి
దిగువ చోట్ల విడుదల
మినర్వా టాకీస్ - కాకినాడ
మినర్వా టాకీస్ - విశాఖపట్టణం
మినర్వా టాకీస్ విజయనగరం
కృష్ణా పిక్చర్ పాలెస్ - రాజమండ్రి

28-10-51 నుండి
మినర్వా టాకీస్ - మచిలీపట్టణం
రాబోవు మార్చు
శ్రీ సరస్వతి పిక్చర్ పాలెస్ — బెజవాడ

ఇది గుడ్విల్ రిలీజని జ్ఞాపకముంచుకోండి

బెనారస్ హిందూ యూనివర్సిటీ వారి
ఆయుర్వేద ఫార్మసీ
బనారస్

మందు లన్నియు: ఆయుర్వేద గ్రంథసారముగా అతినిపుణులగు శాస్త్రజ్ఞులచే, మూప్రత్యేకమైన లేబరేటరీలో సంపూర్ణముగా పరిశోధింపబడి తయారు కావబడినవి
ఒకసారి వాడిన మా మందుల ప్రాశస్త్యము మీకే తెలియును
అన్ని పట్టణములలోను ఏజంట్లు కావలెను
మా ఆంధ్రప్రదేశ రిప్రజంటేటివ్:
ఎ గంగరాజు, మంగళగిరి, తుని (తూర్పు గోదావరి)

కోతలు, గాయములు చర్మ వ్యాధులకు
క్యుటికూరా కావాలి
క్షేమంగావుండడంకోసం ప్రతి చర్మ వ్యాధికి క్యుటికూరా ఆయింటుమెంటు వాడండి దానిళమన వరిచే విమని వారక స్పర్శ మంటను తగినూ చర్మమును చక్కనరచును.



క్యుటికూరా ఆయింటుమెంటు
CUTICURA OINTMENT

విషగ్వరపండిత గండికోట దూర్వాసశాస్త్రి ఎ ఎమ్ ఎస్ గారి



సుకుమార రసాయనం
C D L 520
మలబద్ధము మరియు పుట్టుపుట్టలో పాడలేదనిపించి ప్రజలందరికీ ఏయే దశలలోనికి జాలక్యర్థులు వాడవచ్చును
క్యాంపులు ప్యాకెట్టు 1-8 0-2-6; డజను 1-8-0; 8 తు డబ్బా 1-8 1-4-0 సమస్త శాస్త్రీయ ఔషధములు కూడ లభించును
శేషగిరి ఔషధశాల
మార్తాండ ఆయుర్వేదఫార్మసి, రాజమండ్రి

ప్రకటన
సోడా వాటర్ సామానులకు
అనగా గాస్, సీలండర్లు, ఎసెన్సులు, కార్బిక్ ఆసిడ్‌కాయలు, సీసాలు, రసాయనములు, జేబిల్స్ వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి ధరల జాబితాకు వ్రాయండి
Messrs Mukherjee & Sons,
3 Hazra Street, Calcutta 1
Tel add Tardasu (Calcutta)

కోడక్ కెమేరా
రు 5/-లు మాత్రమే
ఒక కోడక్ కెమేరా గాని 10 రోజుల్లో గ్యారంటీ గల 7 జాయల్ రిస్టు వాచీ గాని రు 5/- లకు కావలంటే దిగువ అడ్రెసుకు వ్రాయండి:
JOLLISONS, 176 Dariba, Delhi (A P)

అమృత ప్రాస
తలపోటులు మేహపొడలు మేహపొడలు పిలంపడ అర్మవ్యాధులు మలబద్ధము తీళ్ల నొప్పులు కడుపు నొప్పులు కాళ్ల చేతులు మంటలు తిమ్మిరులు మొదలగునవి హరించి రక్తమును శుద్ధిపరచి స్వదినాదిందుకు 20 తు డబ్బా రు. 2/8/-. పి పి. తు 0 14-8 ఆ
వైద్య మార్తాండులు సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసిన్ హౌస్
ఆర్కింగ్ హాంపేట విజయవాడ 2.
(ఆంధ్ర ప్రదేశ్)

గ్రహస్థితి

రవి బుధులు (తులా) కుజుడూ 2 వరకు శుక్రుడూ (సింహం) శని 3 నుండి శుక్రుడూ (కన్య) రాహువు (కుంభం) చంద్రుడు (కన్య, తుల, వృశ్చిక, ధనుస్సుల్లో).

గ్రహరాశ్యంతర యోగములు

28 కుజ హెర్షల్ (త్రిరేకాదశం) బుధ హెర్షల్ (పంచమం) 29 బుధ కుజ (త్రిరేకాదశం) 30 రవిశుక్ర (షడష్టకం) 1 రవిరాహుల (నవ పంచమం

మార్కెట్టు మార్పులు

నిండి-బంగారాలు 31 మరికొంత తగ్గుతాయి 3 శుక్రశ్యామ ప్రవేశం, తగ్గు ముఖం చూపి హెచ్చించకలవు 8 ఇరువైపులా, ఎత్తి తొక్కి ఇనుములూ-వాటాలూ తగ్గినప్పుడంతా కొనడం లాభకరం మూసెలూ పెరుగకలూ అవి కలూ సైముఖంగా యుంటవి

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక (1 వ పాదం)

ఈ వారంలో మీ వ్యాపార ఉద్యమ పరిస్థితులు కొంత ఎగుడుదిగుడుగా యుంటవి ఆరోగ్యం పరిగాయుండదు వాతావరణ పరిస్థితులు పరిపడనందు వల్ల జలుబుభారం పైత్యాతిశయంతో క్రమపడుతాయి 28 29 లో ఖర్చులు ఎక్కువ ఋణదాతలవల్ల తొందరకలుగుతుంది కాని జవాబుచెప్పకలుగుతాయి 30 31 లో చిన్నప్రయాణం ఆప్తులనూ బంధువులనూ కలుస్తారు శుభప్రసక్తి పనుల్లో నిర్ణయం ఏర్పడుతుంది 1, 2, 3 లో స్పెక్యులేషన్ పరిస్కారాలూ ఆపండి

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ రాశ్యధిపతి రాశిచలనం గమనించడం అవసరం పనపంచమాల్లో ఈ గ్రహ సంచారం-రాజకీయాల్లో ప్రవేశంకలవారికి గౌరవాభివృద్ధినీ అధికారవృద్ధినీ కలిగించకలిగి యున్నది కనిపించుచున్నది కలవుడు పొదుపుగా వ్యవహారాలలో పరిణతనూ కలిగించి ప్రయత్నిస్తే మంచి ఉపకరించకలదు 28, 29 లో ఆరోగ్యం తగ్గుతుంది ప్రయాణాలకు ఆటంకాలు ఎక్కువ 30 31 లో మీపట్టుదల కొరవడుతుంది 1, 2 లో ప్రయాణం ఫలితాలు

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమ పరిస్థితులు 29 పాయంత్రం వరకు యించుమించుగతి వారంలాగే యుంటవి 30, 3 లో మిత్ర సహాయం కలిగి కొన్ని వ్యాపార పొరపాట్లు పద్దుకొనకలుగుతాయి గొడవలు కలవకుండా కలుగుతుంది 1, 2 లో క్రమమీద ఆర్థిక చలామణీ జరుపకలుగుతాయి వారాంతంలో పరిస్కారాలు ప్రయాణం ప్రయత్నాలు కలుగుతాయి

వారఫలాలు

అక్టోబరు 28 వ తేదీ మొదలు నవంబరు 3 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

మునిగిన కలుగుతాయి. ఆరోగ్యం గత వారంలోకన్నా మేలుగా యుంటుంది 8 శుభవార్త

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో 28, 29 వ్యాపార వృత్తులలో లాభం ఎక్కువగా యుంటుంది స్పెక్యులేషన్ పేకాటల్లో అనుకూలత కలుగుతుంది కాని అంతటితో ఆగకవిరితేనే లాభం మిగులుతుంది లేదా 30, 31 లో పరిస్థితులు ఎదురు తిరుగుతవి 1, 2 లో ఆరోగ్యభంగం ఆకాలభంగం విశ్రాంతి అవసరం వారాంతంలో మిత్ర సహాయంతో ఆర్థిక పరిస్కారాలు జరుపకలుగుతాయి ప్రయాణం పై వారంలో

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో మీకూ, మీ ఆప్తులకూ మధ్య గోముఖవ్యాఘ్రాలవంటి వారు చేరుతారు చిరకాలమైత్రి మూరంతయ్యే మూసకలున్నవి గమనించడం అవసరం 28 29 లో ఖర్చులు ఎక్కువ పేకాటలో స్పెక్యులేషన్ మానడం మంచిది. భోజన కేయవ సౌఖ్యము లభించగా యుండవు 30 31 లో మిత్రులను కలుస్తారు విందు వినోదాలతో కాలంగడుస్తుంది వారాంతంలో విశ్రాంతి అవసరం 2 ఆరోగ్యభంగం ఆకాలభంగం

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో జీవితరంగంలో అనేక మార్పులు చూడకలుగుతాయి పరిస్థితుల్లో ఎంతటి ఆకస్మికంగా మార్పులు కలుగుతవో మీ ఆప్తులను గమనించి అనుభవం పొందకలుగుతాయి ఆరోగ్యం తిన్నగాయుండదు ఖర్చులు మితిమీరుతవి పేకకు పరిగా భోజన కేయవ సౌఖ్యములు జరుగవు ఆర్థికంగా చలామణీ కొంత తగ్గుతుంది కాని క్రమమీద పరిస్కారాలు కలుగుతాయి

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమ పరిస్థితులు గత వారంలోలాగే యుంటవి 31 పాయంత్రంవరకు శుభసంతో వ కొత్తకార్యాలకూ, ఆప్తుల సంతృప్తికీ విందు వినోదాలకూ ఖర్చులు ఎక్కువగా అవుతవి జాగ్రత్తలో అగ్నాధిపతి వ్యయకారి ప్రవేశం ఆరోగ్యంలో జాగ్రత్తను సూచిస్తుంది కొండి పగడాలూ ముత్యాల తర్కపులకు కొప్పలాభం కలుగుతుంది విద్యార్థులకు విద్యాభంగం స్త్రీలకు ఆరోగ్యభంగం పలుమారు కలుగుతుంది ప్రయాణ పరిస్థితులు కలుగుతాయి

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో మీరు సాధించవలసిన ముఖ్య వ్యవహారాలేమీయుండవు కుటుంబ ఆర్థికపరిస్థితులు సామాన్యంగా జరిగిపోతవి విద్యార్థులకు చదువు పై శ్రద్ధకలుగుతుంది. స్త్రీలకు ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది, ఆస్తి అభివృద్ధి ప్రయత్నాలు ఆపడం మంచిది వారాంతంలో శిష్యులు ఆశ్రితవ్యాధులకు లోనవుతారు 8 కండ్లుమంట అజాగ్రత్తవల్ల ధనవ్యయం

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 28 29 ల్లో కార్లకు గాయంతగలడం నొప్పులకలగడం కలగవచ్చు నడకలో జాగ్రత్త అవసరం ప్రయాణాపేక్షకతి ఎక్కువగా యుంటుంది రాజకీయాల్లో ప్రవేశం కలవారు ప్రయత్నం క్రమమీద పొందించకలుగుతారు 30, 31 ల్లో ఆరోగ్యం తిన్నగాయుండదు కాని వ్యాపారంలో లాభం హెచ్చుతుంది 1 2 లో శుభకార్యాలకై ఖర్చులు పెరుగుతవి 8 శుభవార్త

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1 2 పాదాలు)

ఈ వారంలో 31 పాయంత్రం వరకు అన్నిప్రయత్నాలూ తలపెట్టగా యుంటవి స్పెక్యులేషన్ మానడం మంచిది ఆరోగ్యం గత వారంలో కన్నా మేలుగా యుంటుంది పకాలంలో ప్రయాణం జరుపలేకపోతారు స్త్రీలు మానసికంగా ఇతరులకు చెప్పకోవలేని వ్యథకు లోనవుతారు వారాంతంలో ఆప్త సమాగమం శుభవార్త

కుంభం (ధనిష 3, 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 28 29 ల్లో ఆర్థికలోపంవల్ల కుటుంబంలో శుభసంతోషకార్యాలు తృప్తికరంగా జరుపుకొనలేనందులకు విచారిస్తారు ఎండలో ఎక్కువకాలం తిరుగవద్దు క్రమేణా ఆయాసం అప్పుడప్పుడూ కలుగుతుంది అప్పులో శుక్రప్రవేశం వారాంతంలో కొంత మేలు కలిగించును విడిపలల్లు మేలు కలుగుతుంది పేకాటలూ జూదం వదలండి 30, 31 ధనలాభం 1, 2 మిత్రులవల్ల లాభం శుభవార్త

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 3 పాయంత్రం వరకు ధనస్సు నిలకడగా యుండదు పెద్ద ఆలోచనలు చేస్తారు ఒకటే కార్యక్రమంలో యుండవలసినందులకు విసుగు కలుగుతుంది ఏ విధంగా గ్రహబలం మీ ప్రయత్నాలకు అడ్డుతగులుతుందో నెమ్మదిగా విచారిస్తే అర్థంకాగలదు దైవబలంకొరకు చేసియుండడం అవసరం వారాంతంలో ప్రయాణం మిత్ర సందర్శనం శుభవార్త